ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones - 74512, 74543

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122482

సంపుటి 16
సంచిక 60

విజయవాడ, ఆగస్టు 30, 1975 శనివారం

6 పేజీలు
25 పైసలు

ఉచితంగా పుస్తకాలు కావాలా?

ఒక మహోన్నతుని జీవిత చరిత్రను తెలిపే అందమైన ఉచిత పుస్తకం మీరు కావాలనుకుంటే మాకు వ్రాయండి. పోస్టు ఖర్చులుకూడ మేమే భరించి ఆ అందమైన పుస్తకాన్ని మీకు ఉచితంగా పంపుతాము. ఫార్ కార్నర్స్, పోస్టు బాక్స్ 315, విజయవాడ-2. Far Corners.

మోటారు డ్రయివర్లకు శిక్షణ

బెంగుళూరు, ఆగస్టు 29—మోటారు వాహనాల డ్రయివర్లందరూ ప్రభుత్వం నడిపించు డ్రయివింగ్ స్కూల్స్‌లో శిక్షణ పొందేటట్టు నిర్బంధించడానికి వీలుగా మోటారు వాహనాల నిబంధనలకు కర్నాటక ప్రభుత్వం ఒక సవరణ తీసుకొస్తున్నది. నిన్న ఇక్కడ విడుదల చేసిన అధికార పత్రికా ప్రకటనలో ప్రస్తుతం డ్రయివింగ్ లైసెన్సులు వున్నవారికి తిరిగి పరీక్ష పెట్టడానికి గల అవకాశాలను కూడా పరిశీలించింది.

వెట్టిచాకిరి రద్దుచేస్తూ గవర్నరు ఆర్డినెన్సు

బంజరు భూములనుంచి భూస్వాములను తొలగించడానికి మరొక ఉత్తర్వు జారీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 29— వెట్టిచాకిరిని రద్దుచేస్తూ ఒక ఆర్డినెన్సును, అనదికారంగా, చట్టవిరుద్ధంగా భూస్వాములు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను ఖాళీ చేయించడానికి మరొక ఆర్డినెన్సును గవర్నరు జారీచేశారు. ఇవి నిన్నటినుంచి అమలులోనికివచ్చాయి.

భూస్వాములను ఖాళీ చేయించడానికి సంబంధించిన ఆర్డినెన్సు ప్రభుత్వచర్యను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు చేసుకోదాన్ని రద్దు చేస్తుంది.

ఈఆర్డినెన్సు గ్రామీణ, పట్టణప్రాంతాలకు వర్తిస్తుందని అధికారవర్గాలు తెలిపాయి.

మొదటి ఆర్డినెన్సు ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ (సవరణ) ఆర్డినెన్సు రెండవది ఆంధ్రప్రదేశ్ వెట్టిచాకిరి పద్ధతి (రద్దు) ఆర్డినెన్సు.

1905 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ భూముల అన్యాక్రాంతం చట్టం 14 వ సెక్షన్‌కు బదులు ఈ ఆర్డినెన్స్ జారీ చేశారు.

భూమి సేకరణకు సంబంధించిన విషయాలపై కోర్టులకు వెళ్ళే హక్కు ఈ ఆర్డినెన్స్‌వల్ల పోయింది. అంతేగాక సేకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసే ఉత్తర్వులపై కోర్టులకు పోయే అవకాశం వుండదు.

ఆర్డినెన్స్ జారీచేయడానికి ముందు రాష్ట్రపతి నుంచి ముందుగా అదేశాలు పొందడం జరిగింది.

ఈ ఆర్డినెన్స్‌లో పట్టణాలు, పల్లెలలో ప్రభుత్వానికి చెందిన భూములను ఆక్రమించుకొన్న భూస్వాములను ఖాళీ చేయించడం సాధ్యమనీ ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఇంతవరకు కోర్టు నిర్ణయాలవల్ల భూస్వాములను ఖాళీచేయించే ప్రయత్నాలకు అంతరాయం కలుగుతుంది. లేదా ఏదో ఒక చట్టం క్రింద వారికి న్యాయస్థానాల రక్షణ లభిస్తున్నందువల్ల తుట్టతుదకు వారిచేత ఖాళీ చేయించడానికి సంవత్సరాలు పడుతున్నది.

నిన్నటినుంచి అమలులోకి వచ్చిన రెండవ ఆర్డినెన్స్ రాష్ట్రంలో వెట్టిచాకిరీని రూపుమాపడానికి సంకల్పించాడు. ఇది మొత్తం రాష్ట్రం అంతటికి వర్తిస్తుంది.

ఈ ఆర్డినెన్స్‌లో వెట్టిచాకిరి అంటే ఈ విధంగా నిర్వచించబడింది.

"ఈ క్రింద చెప్పిన షరతులపై ఋణగ్రహీత, ఋణం ఇచ్చిన వ్యక్తి చర్య నోటి మాటగా గాని, లిఖితపూర్వకంగా గాని లేదా పాక్షికంగా లిఖితంగా గాని, పాక్షికంగా నోటిమాటగాగాని ఒప్పందానికి కట్టుబడిన పద్ధతి.

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

"ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్‌కి మూడు ప్యాస్ పోర్టు సైజు ఫొటోలు ఇవ్వాలట!"

"అయితే ఓపని చెయ్యి. ఆ ఆఫీసు ఎదురుగా ఫొటో స్టూడియో పెట్టు!"

ఆత్యయిక పరిస్థితి క్రింద లభించిన అధికారాలు

ఆఫీసర్లు దుర్వినియోగం చేస్తే సత్వర కఠిన చర్యలు గైకొనాలని రాష్ట్రాలకు ప్రధాని ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 29— ఆత్యయిక పరిస్థితికింద అధికారాలను దుర్వినియోగపరిచే అధికారులపై సకాలంలో కఠిన చర్యలు గైకొనాలని వర్తకులు, వాణిజ్య ప్రముఖులు, పన్ను చెల్లింపుదారులు, పారిశ్రమల యజమానులతోసహా చట్టానికి కట్టుబడి వ్యవహరించే పౌరుల ప్రయోజనాలను కాపాడవలసిందని కూడా రాష్ట్ర ప్రభుత్వాలను ప్రధాని శ్రీమతి ఇందిర ఆదేశించారు.

రాష్ట్రప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆత్యయిక పరిస్థితి క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించే అధికారులపై ఒక కన్నువేసి వుంచాలని ప్రధాని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశం మూడు సంవత్సరాల తరువాత జరగడం ఇదే ప్రథమం.

పోలీసు శాఖకు లేదా రెవిన్యూ శాఖకు చెందినట్టు నటిస్తూ పెక్కుమంది మోసకారులు నిజాయతీపరులైన ప్రజలను బెదరించుతున్నట్టుగా ముఖ్యంగా బొంబాయినుంచి ఫిర్యాదులు అందుతున్నవని శ్రీమతి ఇందిర పేర్కొన్నారు.

ఏ రంగంలోనైనా అవినీతిపరులని ధృవపడినవారిపై తర్వాత గైకొనేటప్పుడు రైతులు, పరిశ్రమల యజమానులు వర్తకులు, రవాణా సంస్థల యజమానులు, పట్ల ప్రభుత్వం మిత్రభావంతో వ్యవహరించాలని, వారి సమస్యలను అర్థంచేసుకొని నిర్మాణాత్మకంగా పరిష్కరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

'నిర్ణయాలు ఎవరికీ లోబడి గైకొనడం లేదు'

ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27— ఎవరి చెప్పుచేతలకు లోబడి తాను నిర్ణయాలు గైకొనడం లేదని, నిర్ణయాలు అలా జరుగుతున్నయన్ని కావాలనిచేస్తున్న ప్రచారమేనని ప్రధాని శ్రీమతి ఇందిర నేడు స్పష్టపుచ్చారు.

ఆమె నే డిక్కడ రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులనుద్దేశించి మాట్లాడుతూ, ఆత్యయిక పరిస్థితి ప్రకటించిన తరువాత మాత్రమే ఇలాంటి వాదనల ప్రారంభంకాలేదని, ఎప్పుడూ విమర్శ జరుగుతునే వున్నదని ఆమె పేర్కొన్నారు.

ప్రధాని ఇంకా ఇలా అన్నారు:

"ముఖ్యంగా కడచిన కొంత కాలంగా సుంచి, ఆత్యయిక పరిస్థితి ప్రకటనకు పూర్వమే గందరగోళం సృష్టించడానికి కావాలనో లేక సంకల్పం లేకుండానో కొన్ని పత్రికలు, కొందరు మేధావులు, ప్రభుత్వోద్యోగులు, తదితరులు వదంతుల ప్రచారం చేస్తున్నారు".

మోటార్ బైక్‌మీద వెడుతున్న ఇద్దరు వ్యక్తులు ఐండి అదుపులో తప్పిపోయి కాల్వలోకి పడిపోగా నీటిలో మునిగిపోయి దుర్మరణం చెందినట్టు త్రిచూరు వార్త.

రాష్ట్రంలో బియ్యానికి, చక్కెరకు కంట్రోలు ధర: ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29—బియ్యం, గోధుమ, చక్కెరల లోకు, చిల్లరధరలు నిర్ణయించే ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నే డిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఆ వస్తువుల ధరలు తిరిగి పెరగకుండా ప్రభుత్వం చూస్తుందని ఆయన హామీఇచ్చారు.

ధరలను ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెట్టి వుండవలసిన సమయం ఇదేనని కరవుకాలం తరువాత ధరలు తగ్గుతాయని ఆయన చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ డెల్టాజిల్లాలనుంచి సూపరుబజార్లు బియ్యం తెచ్చుకునేందుకు అనుమతి ఇచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఆ బియ్యాన్ని హైదరాబాదులోసహా పట్టణ ప్రాంతాలలో అమ్ముతారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

బియ్యం రిటెయిల్ ధరలు తగ్గించడానికి ఆ చర్య తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మార్కెట్టులోకి కొత్త పెసలవంట రావడంతో పప్పుల ధరలు తగ్గుముఖం పట్టాయని ఆయన చెప్పారు. పెసలు ధర క్వింటాల్‌కు సుమారు 100 రూపాయలు తగ్గిందని, అయితే, ఈ ప్రయోజనం వినియోగదారునికి లభించదని శ్రీ రావు అన్నారు.

10 లక్షల విలువైన ఆభరణాల పట్టివేత

బొంబాయిలో ఆదాయం పన్ను శాఖ దాడులలో

బొంబాయి, ఆగస్టు 29— ఇక్కడి ఒక నౌకామిల్లుకు చెందిన ముగ్గురు డైరెక్టర్ల ఇళ్ళు, కార్యాలయాలలో ఆదాయం పన్ను శాఖ అధికారులు నిన్న 24 గంటల సేపు సోదాచేసి పది లక్షల రూపాయల విలువైన ఆభరణాలు 1.35 లక్షలరూపాయల నగదు పట్టుకున్నారు.

ఆ ముగ్గురు డైరెక్టర్లకు చెందిన ఆరు బ్యాంకి లాకర్లను సీలుచేసినట్టు అధికారులు చెప్పారు.

ఇన్‌కంటాక్స్ కమీషనర్ శ్రీ బి. వి. కురువిల్లా ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ సోదాలు జరిగాయి.

కోట్ల విలువైన కంట్రోలు వస్త్రాలు పేరుకుపోయిన స్థితి

అహ్మదాబాదు, ఆగస్టు 29— వస్త్రాల మార్కెట్‌లో గిరాకి లేక మాంద్యం ఏర్పడిన కారణంగా దేశంలోని వివిధ ప్రాంతాలలోగల జాతీయ వినియోగదారుల సహకార సంస్థలలో ప్రస్తుతం 2.68 కోట్ల రూపాయల విలువైన కంట్రోలు వస్త్రాల నిల్వలు పేరుకుపోయాయి.

జాతీయ వినియోగదారుల సహకార సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ మహేశ్‌భాయ్ షా యు.ఎన్.ఐ విలేకరితో మాట్లాడుతూ ఎక్కువ శాతం మిల్లులున్న గుజరాత్‌లో కోటి రూపాయల విలువైన కంట్రోలు వస్త్రాలు పేరుకుపోయాయని తెలిపారు.

బీహార్‌లో 66 లక్షల విలువైన వస్త్రాల నిల్వలు పడివున్నట్టు ఆయన చెప్పారు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 31 లక్షలు, కర్ణాటకలో 30 లక్షలు, రాజస్థాన్‌లో 12 లక్షలు, యు. పి. పశ్చిమబెంగాల్, ఒరిస్సాలలో ఏడు లక్షల రూపాయలుచొప్పున, తమిళనాడు, మధ్యప్రదేశ్‌లలో నాలుగులక్షల రూపాయల చొప్పున విలువైన కంట్రోల్ వస్త్రం నిల్వలు పేరుకుపోయి వున్నాయి.

పట్టణాలలో షరతులతో ఇళ్ల స్థలాలకు పట్టాల పంపిణీ

—మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29 — పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలో గుడిసెలనుగాని, ఇప్పుగాని నిర్మించినవారికి అక్టోబరు రెండవతేదీ నాటికి కొన్ని షరతులతో పట్టాలు పంచిపెట్టడానికి ప్రభుత్వం సంకల్పించిందని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నే డిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

పట్టాల పంపిణీ త్వరితం చేయడానికి, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామని. జంట నగరాలలో వది రోజులలో ఎనిమిది వేల పట్టాలు పంచిపెట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఇళ్ళ స్థలాన్ని అమ్ముటంగాని, ఇతరులకు బదిలీ చేయడంగాని చేయకుండా, వారసులకు సక్రమించే షరతుపై పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఇంటి నిర్మాణం కోసం ఆ స్థలాన్ని తనఖా పెట్టుకోవచ్చు. అందుకు సహకార సంస్థలద్వారా నిధులు సమకూర్చుతారని శ్రీ రావు చెప్పాడు.

ఏ పట్టణంలోగాని, నగరంలోగాని బృహత్తర ఎత్తకం కింద రోడ్డు నిర్మాణానికి అడ్డంకి అనుకున్నప్పుడు ఆక్రమించిన స్థలాలనుంచి ప్రభుత్వం ఖాళీచేయించవచ్చు.

మంత్రివర్గ ఉపసంఘంలో శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ టి. అంజయ్య, శ్రీ కాట్టం శ్రీరామమూర్తి, శ్రీ చల్లా సుబ్బారాయుడు సభ్యులుగా వున్నారు.

దక్షిణ మధ్య రైల్వేలో ఫలహారాల ధర తగ్గింపు

వచ్చేనెల మొదటి తేదీనుంచి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29— రైళ్ళలోను, ఫలాహారశాలలోను, కంట్రాక్టర్ల నిర్వహణలోని దుకాణాలలోని తినుబండారాల ధరను 10 మొదలు 20 శాతంవరకు వచ్చేనెల మొదటితేదీనుంచి దక్షిణమధ్య రైల్వే చాలా తగ్గిస్తుందని అధికారికంగా ప్రకటితమయింది.

ప్రధానమంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రత్యేకించి ఆహార పదార్థాల ధరలను తగ్గించాలనే కార్యక్రమాన్ని, అమలుపరచడానికి రైల్వేశాఖ చేసే కృషిలో ఇదొక భాగం.

ప్రయాణీకులలో ఎక్కువమంది అధికంగా వాడే, తినే ఇడ్లీ, పూరి, వడ, సాంబారు అన్నం వంటివాటిధరలు తగ్గించారు. ఒకప్లేటు పసాలావడలు 45 పైసలు, ఒకప్లేటు ఇడ్లీ 35 పైసలు, పూరి 25 పైసలు, సాంబారు అన్నం 50 పైసలు, మిక్చర్ పాకెటు 40 పైసలు ఫ్రైడ్ ఎగ్గు 1-50, బాయిల్డ్ ఎగ్గు రెండు ఒక రూపాయి, ఆమ్లెట్ 1-80. ఇప్పుడు అమలులోవున్న ధరలతో పోలిస్తే ఇవన్నీ 5 పైసలనుంచి 25 పైసలు తక్కువ.

చైనా లేకుండా ఆసియా దేశాల భద్రతా సదస్సు

సోవియెట్ ప్రతిపాదనకు పాకిస్తాన్ వైముఖ్యం

హాంబర్గ్, ఆగస్టు 29—చైనాలేకుండా, ఆసియాకు ఏర్పాటు చేసే ఎటువంటి సమష్టి భద్రతా ఒప్పందాన్ని అయినా పాకిస్తాన్ వ్యతిరేకింపగలదని పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో ప్రకటించారు.

పశ్చిమ జర్మనీ జాతీయ పత్రిక ఒక దానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో భుట్టో ఈ ప్రకటన చేశారు.

హెల్సింకీ సదస్సులో యూరపు, అమెరికన్ దేశాల అధినేతలు సంతకాలు చేసిన ఒప్పందం మాదిరిగా ఆసియాకు ఒక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడం అన్నది ఆసియాలో పరిస్థితి యూరపులో వున్న పరిస్థితికి భిన్నమైనది కనుక సాధ్యంకాదని భుట్టో అన్నారు.





శ్రీవాణీ ఫిలింస్

నాదే ఆడజన్మే

దర్శకత్వం: A.C. త్రిలోక్‌చందర్ M.A నిర్మాత: S.V. రంగారావు B.Sc.

సరికొత్త ప్రింట్లతో ప్రదర్శనకు సిద్ధముగా నున్న మా యితర చిత్రాలు

తోడునీడ
పద్మశ్రీ N.T.రామారావు, జమున

విజయగౌరి
N.T.రామారావు, పద్మిని

ఉషాపరిణయం
కాంతారావు, జమున

శభాష్ బేబి
కృష్ణంరాజు, జగ్గయ్య, సావిత్రి

సంతానం
పద్మశ్రీ A.నాగేశ్వరరావు, సావిత్రి

పెళ్ళిసందడి
A.నాగేశ్వరరావు, B.సరోజాదేవి

నమ్మినబంటు
A.నాగేశ్వరరావు, సావిత్రి

కిలాడిబుల్లోడు (కలర్)
శోభన్‌బాబు, చంద్రకళ, రాజబాబు

1975 ఆగస్టు 30 శనివారం	1975 ఆగస్టు 31 ఆదివారం
శ్రీ రాక్షస నామ సంవత్సర శ్రావణ బ॥ అష్టమి: సా॥ 5-09 రోహిణి: రా॥ 1-15 వర్జ్యం: సా॥ 4-54 నుంచి 6-34 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర శ్రావణ బ॥ నవమి: సా॥ 4-58 మృగశిర: రా॥ 1-29 వర్జ్యం: ఉ॥ 7-54 నుంచి 9-31 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

పట్టణాలపై ఒత్తిడి

పట్టణ ప్రాంతాలలో జనసమ్మర్దం గురించి ప్రపంచం బ్యాంకి ఇటీవల ఆసక్తికరమైన ఒక నివేదికను ప్రచురించింది. ప్రపంచంలో పట్టణాలు, నగరాలు ఎంత అస్తవ్యస్తంగా పెరిగిపోతున్నవో, ఇందువల్ల ఎంత భయానక సమస్యలు వాటిల్లుతున్నవో అది వర్ణిస్తున్నది.

పాతికేళ్ళ క్రిందట పదిలక్షలకు పైబడిన జనాభాగల నగరాలు ప్రపంచంలో పదహారు వుండేవట. ఈనాడు వాటి సంఖ్య అరవైకి పెరిగింది. మరి పాతికేళ్ళలో రెండు వందలకు పెరుగుతుంది. ఇప్పటికే అందోళనకరంగా వున్న గృహవసతి, రవాణా, తదితర పౌర సౌకర్యాల సమస్యలు పోను పోను మరింత విషమించగలవని ప్రపంచం బ్యాంకి నివేదిక హెచ్చరిస్తున్నది.

పట్టణాలు, నగరాల సమస్య అభివృద్ధి చెందిన దేశాలకే పరిమితమై లేదు. క్రమంగా పారిశ్రామికంగా అభివృద్ధి అవుతున్న వర్ధమాన దేశాలను కూడా ఈ సమస్య బాధిస్తున్నది. మన ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ గుజ్రాల్ మొన్న చేసిన ఒక ప్రకటన ప్రకారం, ఇప్పుడు మన పట్టణ, నగర ప్రాంతాల జనాభా ఫన్నెండు కోట్లు. ఈ శతాబ్దం ఆఖరికి ఈ సంఖ్య 30 కోట్లు కానున్నది. మన కళ్ళ ఎదుటనే, ఒక్కతరంలోనే ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, హైదరాబాదువంటి నగరాల జనాభా విపరీతంగా పెరిగిపోయిందో చూస్తే, ఇందులో అతిశయోక్తి లేదనిపిస్తుంది

పట్టణాల, నగరాల జనాభా సహజసిద్ధంగా పెరగడం మాత్రమే ఇందుకు కారణం కాదు. పారిశ్రామికాభివృద్ధికి పట్టణాలు, నగరాలే కేంద్రాలుగా వుంటున్నాయి. ఇందువల్ల జీవనోపాధికోసం పొట్ట చేతపట్టుకొని గ్రామ ప్రాంతాల జనం పట్టణాలకు, నగరాలకు ఎగబడుతున్నారు. ఇదివరలో ఈ వలస ప్రవాహ సదృశంగా వుండేది. ఇప్పుడు దీన్ని పోల్చవలసింది వరదలతోనే.

ఈ విధంగా పట్టణ ప్రాంతాల జనాభా మితిలేకుండా పెరిగిపోవడంవల్ల ఏర్పడుతున్న సమస్యలు అలవిమాలినవిగా వుంటున్నాయి. ముఖ్యమైనది గృహవసతి కొరత. దీనివల్ల మురికివాడలు పెరిగిపోతున్నాయి. పారిశుద్ధ్యం క్షీణించిపోతున్నది. వైద్య సౌకర్యాలు ఎంతగా కల్పించినా చాలడంలేదు. మంచినీటి కొరత, విద్యాసౌకర్యాల కొరత, రవాణా సౌకర్యాల కొరత, మరెన్నో కొరతలు ఏర్పడుతున్నాయి. ఇంతేకాదు, పట్టణాలలో, నగరాలలో, లేదా, వాటి పరిసరాలలో భారీపరిశ్రమల కేంద్రీకరణ కారణంగా నీరు, వాతావరణం కలుషితమై పోతున్నాయి.

ఈ సమస్య ఈనాటిది కాదు. పాశ్చాత్య దేశాలలో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైన కొద్ది దశాబ్దాలకే ఈ సమస్య ఎందరో మేధావుల, సాంఘిక తత్వవేత్తల దృష్టిని ఆకర్షించింది. ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని 1808 నాటికే ఫ్రెంచి తత్వవేత్త చార్లెస్ ఫూర్యర్ సూచించాడు. సుమారు అదే కాలంలో బ్రిటిష్ యుటోపియన్ సోషలిస్టు రాబర్ట్ ఓవెన్ పారిశ్రామికాభివృద్ధివల్ల పట్టణాలకు, పల్లెలకు మధ్య ఏర్పడే అంతరాన్ని తొలగించడానికి మార్గాలను సూచించాడు. వారి సూచనలను తమ సిద్ధాంతానికి అనుగుణమైన తేడాలతో మార్క్స్, ఎంగెల్స్ కూడా సమర్థించారు. నాటికి, నేటికి ప్రపంచం ఎంతగానో మారిపోయింది. పారిశ్రామికంగా వివిధదేశాలు ఎంతో పురోగమించాయి. ఆనాటి పల్లెలు పట్టణాలుగా, ఆనాటి పట్టణాలు మహానగరాలుగా మార్పు చెందాయి. అయినా, ఆనాటి మేధావులు చేసిన సూచనలకి నేటికీ శిరోధార్యాలుగా కనిపిస్తున్నాయి.

ఏ కొత్త పరిశ్రమ నెలకొన్నా పట్టణ ప్రాంతాలలోనే నెలకొనడానికి కారణాలు లేకపోలేదు. రైలు, రోడ్డు సదుపాయాలు, విద్యుచ్ఛక్తి, నీరు మొదలైన సదుపాయాలు పట్టణాలలో లభించినట్టుగా పల్లె ప్రాంతాలలో లభించవు. నిజమే. కాని, ఈ విషవలయాన్ని ఎక్కడో ఒకచోట ఛేదించక తప్పదు. ఒకనాటి పల్లెలే ఈనాడు పారిశ్రామికాభివృద్ధి కారణంగా పట్టణాలుగా, నగరాలుగా మారిన విషయాన్ని విస్మరించరాదు.

పట్టణ ప్రాంతాలపై ఒత్తిడిని తగ్గించడానికి పరిశ్రమల వికేంద్రీకరణ అవశ్యం జరగవలసిన సంస్కరణ. కొత్తగా ప్రారంభించే పరిశ్రమలను పట్టణాల సమీపంలో నెలకొల్పడానికి అనుమతించకపోవడమేకాదు, పరిశ్రమల రద్దీ మరీ ఎక్కువగా వున్న నగరాల పరిసరాలనుంచి వాటిని పల్లె ప్రాంతాల సమీపానికి తరలించడం కూడా జరగాలి. కొన్నేళ్ళ క్రిందట బొంబాయినుంచి పెద్ద పరిశ్రమలను దూరంగా తరలించాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసింది. ఆ తర్వాత అది ఏమైందో తెలియదు.

పారిశ్రామిక విప్లవం పాశ్చాత్య దేశాలలో ప్రారంభమైంది కనుక, దాని తొలి దశలలో ఆయా దేశాలలో ఎన్నో అవకతవకలు జరిగి వుండవచ్చు. కాని, పారిశ్రామిక విప్లవాన్ని ఆలస్యంగా ప్రారంభించిన వర్ధమాన దేశాలుకూడా అవే అవకతవకలను ఎందుకు అనుకరించాలి? పాశ్చాత్యదేశాల అనుభవాలు ఆధారంగా, దూరదృష్టితో, తమ పట్టణాలను, నగరాలను ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసుకొనడానికి యత్నించి వుండవలసింది. అలా జరగకపోవడం దురదృష్టకరం.

వచ్చే నెల 19 నుంచి సప్లిమెంటల్ ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 29— సప్లిమెంటల్ ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలు వచ్చేనెల 19వ తేదీనుంచి ప్రారంభమవుతాయని అధికారికంగా ప్రకటితమయింది. ప్రభుత్వ పరీక్షల కమిషనరు ఈ పరీక్షలు నిర్వహిస్తారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు

వ్యవసాయం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి వున్నది. దేశంలో వ్యవసాయకార్మికులు అసంఖ్యాకంగావున్నారు. గ్రామ ప్రజలలో అర్థికంగా, సాంఘికంగా మిగతా అన్నివర్గాల వారికంటె చెడుకబడి వున్నది. అట్టడుగున వున్నది ఈ వ్యవసాయ కార్మికులే. దేశంలో ఆర్థికాభివృద్ధి సాధించడానికి భారతప్రభుత్వం పడుసగా అమలుపరచిన పంచవర్ష ప్రణాళికం మూలంగా వ్యవసాయదారులు కొత్త దుక్కి పద్ధతులు అవలంబించడం, మేలురకం విత్తనాలు, రసాయన ఎరువులు విరివిగా వాడడం జరిగింది. కాని, వీటి వాడకంవల్ల ప్రయోజనం, ఫలితం ఎక్కువగా పెద్ద భూస్వాములకు, పైతరగతులకు, మధ్యతరగతులకు చెందిన వ్యవసాయదారులకు మాత్రమే దక్కింది.

వీటిపాటుదల పథకాలు, విద్యుధీకరణ, రోడ్ల నిర్మాణ పథకాలవంటి గ్రామ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాల మూలంగా ఆశించిన మేరకు వ్యవసాయ కార్మికులకు ప్రయోజనం కలుగలేదు.

వ్యవసాయ కార్మికులు సంఘాలు ఏర్పాటుచేసుకొనేటట్టు చెయ్యడానికిగాను కార్మిక వ్యవహారాల జాతీయ సంస్థ గ్రామీణ శిబిరాల నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమం ఒకటి ప్రారంభించింది. గ్రామాలలో కార్మిక సంఘాల ఏర్పాటుకు సంబంధించిన కృషి నిర్వహిస్తున్న ఉత్సాహవంతులైన భూములులేని వ్యవసాయ కార్మికులను మాత్రమే శిబిరాలకు ఆహ్వానించడం జరిగింది. వ్యవసాయ అభివృద్ధి, విద్యావ్యాప్తి జరగడంతో, రాజకీయ చైతన్యం కలగడంతో మన్యందు వ్యవసాయ కార్మికులు మరింత కట్టుదిట్టంగా సంఘాలు ఏర్పాటుచేసుకొని, చైతన్యవంతులు అవుతారు. ఈ రంగంలో అనేక సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించడం చాలా కష్టంతూడా. అయితే, అభివృద్ధి కార్యక్రమాల మూలంగా మరింత ప్రయోజనం కలిగేలాచెయ్యడానికి కార్మిక సంఘాలు ఏర్పాటుచేయడం మూలంగా- ఈ వ్యవస్థీకరణ మూలంగా ఈ సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం కలుగుతుంది.

ప్రస్తుతం వివిధ కార్మిక సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారు. ఈ పథకాలు కింద గ్రామ ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు లేని, లేదా ఇంట్లుగాని, సొంత స్థలాలలో పాకలుగాని లేని, సొంత భూములు లేని వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు ఇండ్లస్థలాలు కేటాయిస్తారు. ఇలా ఇండ్లు కట్టుకొనడానికి భూములు సేకరించడానికి, వాటిని అభివృద్ధి పరచడానికి అయ్యేఖర్చు

శ్రీ
బాలగోవింద వర్మ
(కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి)

భరించడానికి భారత ప్రభుత్వం నూటికి నూరు శాతం గ్రాంటు రూపేణా ఆర్థిక సహాయం అందజేస్తుంది. దేశంలో అన్నిరాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ విధమైన ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. తాగేందుకు మంచినీరు లభించని ప్రాంతాలలో నలభై, యాభై ఇండ్లకు ఒకటి చొప్పున బావులు త్రవ్విస్తారు. ఈ ఏర్పాట్లు ఇంతకుపూర్వమే జరిగిన ప్రాంతాలలో ఇందుకు అనుగుణంగా శాసనాలు చెయ్యవలసిందిగా రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను కోరడం జరిగింది.

వ్యవసాయ కార్మికులకు కేంద్ర రంగంలో అమలుపరచే రెండు చిన్న తరహా వ్యవసాయదారుల సంక్షేమాభివృద్ధి పథకం — చేదరైతులు. వ్యవసాయకార్మికులు సంక్షేమాభివృద్ధి పథకాల కింద కూడా ప్రయోజనం కలిగేటట్టు చేస్తారు. చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ పథకాలు ప్రారంభించి, వీటిక్రింద గ్రామాభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచారు. చతుర్థ పంచవర్ష ప్రణాళిక క్రింద 46 చిన్నతరహా వ్యవసాయదారుల సంక్షేమ పథకాలు—41 పేద రైతులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమ పథకాలు. మొత్తం 87 ప్రాజెక్టులు ప్రారంభించారు. ఈ పథకాలాన్నీ త్రివిధంగా అమలు జరుగుతున్నాయి. ఇంతేకాదు. ఇటువంటి పథకాల సంఖ్య ఇప్పుడు 160 కి పెరిగింది. నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రతిజిల్లాలోను ఇటువంటి ప్రాజెక్టు ఒకటి అమలుపరుస్తారు. ఈ ప్రాజెక్టులు అమలుపరచడంవల్ల వ్యవసాయ కార్మికులకు మాత్రమే కాక చిన్నతరహా వ్యవసాయదారులకు, పేద రైతులకు కూడా ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది.

వ్యవసాయ కార్మికులు తమ విధులు, హక్కులు సమంగా గుర్తించేలా చెయ్యాలని, పునర్నిర్మాణ కార్యక్రమంలో వారు నిర్వహించవలసి వున్న పాత్రను గుర్తించి చెయ్యాలని భారత ప్రభుత్వం అభిలషిస్తున్నది. ఈ లక్ష్యం సాధించే దృష్ట్యా కార్మిక విద్యా కార్యక్రమం క్రింద వ్యవసాయ కార్మికులకోసం కొన్ని ప్రత్యేక పథకాలు అమలుపరుస్తున్నారు. కార్మిక విద్యా వ్యవహారాల కేంద్ర మండలి ఇప్పటివరకు 3700 మంది వ్యవసాయ కార్మికులకు శిక్షణ ఇచ్చింది. కార్మిక సంఘాల ఏర్పాటు, కుటుంబనియంత్రణ వంటి వివిధ విషయాలలో వారికి ఇలా శిక్షణ ఇవ్వడం జరిగింది.

వ్యవసాయ కార్మికులకు చిరకాలంగా ఋణభారం ఎక్కువగా వుంటున్నది. వీరిని ఋణ విముక్తులను చెయ్యడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. వీరు వడ్డీ వ్యాపారస్తులు పెట్టే బాధలనుంచి తప్పించుకొనేందుకు వీరు కల్పించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకొంటున్నది. తాగుడు, జూదంవంటి దుర్వ్యసనాలు మానుకోవాలని, అని మానేస్తే కొంతడబ్బు ఆదా చెయ్యవచ్చునని వ్యవసాయ కార్మికులకు నచ్చచెప్పడం జరుగుతున్నది. వీరికి అత్యవసరమైనవస్తువులన్నీ సరసమైన ధరలకు లభించేలా చెయ్యడానికిగాను గ్రామాలలో సహకార సంఘాలు నెలకొల్పడం జరుగుతున్నది. ఈ కార్మికులు ఇండ్లు కట్టుకోడానికి ఈ సంఘాలనుంచి సులభంగా ఋణాలు సంపాదించవచ్చు. ఇప్పటికే అనేకమంది వ్యవసాయ కార్మికులకు ఈ కార్యక్రమాల మూలంగా ఎన్నో ప్రయోజనాలు కలిగాయి.

వ్యవసాయ కార్మికులకు వ్యాయామం చెయ్యడానికి అనేక వర్యలు తీసుకున్నారు. వ్యవసాయ కార్మికుల కనీసపు వేతనాలాలు రేట్లను దాదాపు అన్ని రాష్ట్రాలు ప్రభుత్వాలు సవరించాయి. ఇప్పుడు పెరిగిన ధరలకు అనుగుణంగా వీటిని అమలుపరచవలసిన సమయంలో మరొకసారి సవరించడం జరుగుతుంది. ఇందుకు సంబంధించిన శాసనాలు మరింత కట్టుదిట్టంగా అమలుపరచడానికి, మరింతగా వ్యవసాయ కార్మికులు అందరికీ ఎక్కువప్రయోజనం కలుగచెయ్యడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నారు. స్త్రీ, పురుష వివక్ష లేకుండా వ్యవసాయ కార్మికులకు అందరికీ సమాన వేతనాలు చెల్లించేందుకు కూడా ఏర్పాట్లు చేశారు.

దేశం ప్రస్తుతం ఆర్థిక రంగంలో అనేక ఇబ్బందులకు గురిఅయిన మాట వాస్తవమే. అయితే, ఇవి అధిగమించరాని అవరోధాలు కావు. ప్రస్తుత తరుణంలో ప్రధాని విజ్ఞప్తిని పురస్కరించుకొని ఆర్థిక కార్యక్రమం అమలు పరచడం మన కర్తవ్యం. ప్రధాని ఉత్తమ నాయకత్వాన్ని మనమంతా హృదయపూర్వకంగా, మరింత క్రమశిక్షణతో, దీక్షాదక్షతతో బలపరిచి, గట్టిగా కృషి చెయ్యవలసి వున్నది. ఇందుమూలంగా మన ప్రజాస్వామ్య వ్యవస్థకు మరింత బలం చేకూరుతుంది.

ఎరువుల దిగుమతి వచ్చే సంవత్సరానికి ప్రభుత్వం వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 29— ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరివరకు ఎరువుల దిగుమతి చేసుకోకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంక దిగుమతుల విషయం వచ్చే సంవత్సరంలో పరిశీలిస్తాడు.

మొన్న ఇక్కడ పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఈ విషయం తెలియజేశారు.

ఎరువుల ఫ్యాక్టరీలలో సరుకు నిల్వ వుండిపోతున్నదని సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనతో ఏకీభవించి, ' ఆ సరుకు త్వరలో విరుదుల అవుతుందని భావిస్తున్నందున ఆందోళన చెందవలసిన మంత్రి చెప్పారు.

శ్రీ రేపై హత్యాప్రయత్నం కేసులో ఛార్జిషీటు దాఖలు

ఇద్దరు ఆనందమార్గీయులతో సహా ఐదుగురికి కుట్రలో సంబంధం వున్నట్టు ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29— గత మార్చి 20వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే. పై జరిగిన హత్యాప్రయత్నాన్ని పురస్కరించుకొని ఇద్దరు ఆనందమార్గీయులపైన, మరొక ముగ్గురు ఇతరులపైన సి. బి. ఐ. అధికారులు చార్జిషీట్లు దాఖలు చేశారు.

ఈ ఐదుగురు వ్యక్తులు కుట్రపన్ని శ్రీ రే కోర్టునుంచి ఇంటికి వెడుతుండగా ఆయన కారుపై రెండు బాంబులు విసిరారని ఈ చార్జిషీటులో అరోపించడం జరిగింది.

ఈ ఐదుగురిలో ఒక వ్యక్తి బాంబు విసరిన వెంటనే భగవాన్‌దాస్ రోడ్డు దిశగా పారిపోవడం గమనించబడిందని, ఆయనను పట్టుకొనడానికి కొందరు వెంబడించినా ఆ వ్యక్తి తప్పించుకుని పోయాడని, కంగారులో తన హవాయి చెప్పులను వదలి పెట్టిపోయాడని ఛార్జిషీటులో వివరించారు.

ఒక హత్యకేసులో ఇరుక్కున్న ఆనంద్ మార్గ్ అధినేత పి.ఆర్. సర్కార్ తరపున దాఖలైన పిటిషన్లను సుప్రీం కోర్టు తిరస్కరించడం జరిగిన దృష్ట్యా, తమ గురువు విడుదలకు సుప్రీంకోర్టు నిర్ణయాలుఅవరోధంగావున్నవన్నదానితో అద్భుత సంతోషానంద్ కుట్రపన్నాడని, ఈ బాంబు సంఘటన ఈ కుట్రలో భాగమని ఈ ఛార్జిషీటులో పేర్కొనడం జరిగింది.

రాష్ట్రంలో మహిళా సంక్షేమ కృషి

మంత్రి లక్ష్మీదేవి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29— ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సంక్షేమ కార్యక్రమాల అమలుకుగాను అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో 10 లక్షల పెట్టుబడితో ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటుచేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి నిన్న ఇక్కడ ఏర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఏర్పడిన జాతీయ స్థాయి కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి లక్ష్మీదేవి ఈ విషయం పేర్కొన్నారు.

పూర్తిగా మహిళలే నిర్వహించే ఐదు మినీ సూపర్‌బజార్లను ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పడం జరిగిందని, రాష్ట్రంలో అనేక పౌరధరల దుకాణాలను కూడా మహిళలు నిర్వహిస్తున్నారని అమె పేర్కొన్నారు.

వచ్చే నెల 19 నుంచి సప్లిమెంటల్ ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 29— సప్లిమెంటల్ ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలు వచ్చేనెల 19వ తేదీనుంచి ప్రారంభమవుతాయని అధికారికంగా ప్రకటితమయింది. ప్రభుత్వ పరీక్షల కమిషనరు ఈ పరీక్షలు నిర్వహిస్తారు.

ఆర్థిక ఇబ్బందులవల్ల పోలీసు ఆత్మహత్య

మద్రాసు, ఆగస్టు 29 — ఇక్కడకు సమీపంలోవున్న ఆవడివద్ద డ్యూటీలో వున్న తమిళనాడు ఎస్. ఎ. పి.కి చెందిన పోలీసుఒకరు తనకు తాను మొన్న కాల్చుకు చనిపోయినట్టు నిన్న ఇక్కడ పోలీసువర్గాలు తెలియజేశాయి.

ఇతర వివరాలతోపాటు ఆర్థికఇబ్బందులవల్ల తాను ఆత్మహత్య చేసికొన్నట్లు ఒక లేఖ ఆ జవాను వ్రాసివుంచినట్టు ఆ వర్గాలు తెలియజేశాయి.

భూవసతిలేని అందరు కార్మికులకు ఇళ్లస్థలాలు

కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29— సొంత నివేశన స్థలం కాని, ఇల్లు కాని కనీసం గుడిసె కాని లేని కార్మికులందరికీ ఉచితంగా నివేశనస్థలాలను సమకూర్చాలన్నదే ప్రభుత్వ విధానమని కేంద్రవర్కు, గృహనిర్మాణాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య వివరించారు.

తన శాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో సభ్యులడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ నిన్న ఈ విధాన వివరణ చేశారు.

గ్రామ ప్రాంతాలలో నివేశన స్థలాలు ఇచ్చిన వారికి ఇళ్ళు కట్టుకొనడానికి ధనం సమకూర్చే ఏర్పాటు ఏదీ లేకపోయినా, వారికి సహాయం చేయరాదన్న అర్థం కాదని, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సహాయం ఏర్పాట్లను విస్తృతంగా పెంచాల్సినదం జరగలేదని వివరించారు. అసలు స్థలం సమకూర్చడమే పెద్ద సహాయమని. నివేశన స్థలం పొందిన వ్యక్తి స్వశక్తితోనో, ఇతరత్రా లభించే సౌకర్యాలతోనో తనదని చెప్పుకునే ఇంటినో, గుడిసెనోస్వంతంగానిర్మించుకొనాలన్నదే ప్రభుత్వం అభిమతమని ఆయన వివరించారు.

ఏడు రకాలగృహ నిర్మాణ పథకాల క్రింద కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నదని ఆయన అన్నారు.

గ్రామాభివృద్ధి పథకాల అమలుకు ప్రత్యేక సంఘాలు

ముఖ్యమంత్రులకు శ్రీజగ్‌జీవన్‌రామ్ లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 28— కొత్త ఆర్థిక కార్యక్రమంలో చేర్చిన గ్రామాల అభివృద్ధి ప్రాజెక్టులను సత్వరంగా అమలు జరపడానికి తమ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్ర వ్యవసాయం, ఇరిగేషన్ శాఖల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ కోరారు.

ఈ ఉన్నతస్థాయి ఉప సంఘాలు సమన్వయ సంఘాలుగా వ్యవహరిస్తాయని, సమగ్రమయిన దృక్పథాన్ని అనుసరించడానికి ఇవి సహాయపడి, గ్రామాలలోని సాంఘిక వ్యవస్థ పరిస్థితులను మెరుగుపరచడానికని ఉద్దేశించే ప్రాజెక్టులు ప్రయోజనకరంగా అమలుజరిగేట్టు చూస్తాయని ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరించారు.

గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రులు ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన కార్యక్రమాలలో వ్యవసాయ భూములపై గరిష్ఠ పరిమితిని అమలుపరచడం, మిగులు భూములను త్వరగా పంపిణీచేయడం, భూముల వివరాలను తెలిపే రికార్డులను తయారుచేయడం, లక్ష్యమయ్యే ప్రాంతాలలో కార్మికులకు నివేశన స్థలాలను త్వరగా యిప్పించడం, గ్రామాలలోని ప్రజలకు అప్పుల భారంనుంచి విముక్తి కలిగించడం చేరుతాయి.

జనవాక్యం

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో ఫొటోలపద్ధతి

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో ఉద్యోగాలకోసం పేరు నమోదుచేసుకునే అభ్యర్థులు మూడు పాస్ పోర్టు సైజు ఫొటోలు విడిగా ఇవ్వాలన్న పద్ధతి, నిరుద్యోగులైన వారికి మరింతగా వ్యయప్రయాసలుకల్పించడం తప్ప వేరుకాదు.

ఇప్పటికే డూప్లికేట్ సర్టిఫికెట్ల కోసం, కాంట్రాక్టు సర్టిఫికెట్లకోసం అనేకుల చుట్టూ తిరిగే విద్యార్థులు, నిరుద్యోగులు, అప్లికేషన్ల ఖర్చుకే డబ్బు లేరకని స్థితిలో ఫొటోలకు కూడా తలిదండ్రులను డబ్బు అడగవలసిరావడం బాధాకరంగా అనిపిస్తున్నది. మొదట్లోనేకాక ఏదో కారణాన రిజిస్ట్రేషన్ మధ్యలో విరామంవస్తే మళ్ళీ ఫొటోలు తీయించుకుని రిజిస్ట్రేషన్ చేయించవలసివుంది.

పేదవిద్యార్థులు, అక్షరాస్యత అంతగా లేనివారు ఫొటోలు ఖర్చు భరించడంకూడా అక్షరాభ్యాసం అంతగా లేనివారి గురించుకోసం అఖిల భారత స్థాయిలో వున్న ఫొటోల పద్ధతిని ఇప్పుడుకార్యస్థాయిలో అందరికీ వర్తింపజేయడం ఉన్నత విద్యా సంస్థలనుకించవరచడమే అనిపిస్తున్నది.

ఎక్కడో ఎవరో తప్పుడు పేపర్లకు పాల్పడుతారన్న నెపంతో లక్షలాది మందిని ఈ విధంగా ఇబ్బంది పెట్టడం స్థూలదృష్టిలో వారికితప్ప మరెవరికీ న్యాయం అనిపించదు.

ఒక నిరుద్యోగి,
విజయవాడ

ప్రధానికి పూర్తి మద్దతు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నూతన ఆర్థిక ప్రణాళికను చిత్తశుద్ధితో అమలు చేయడానికి హృదయపూర్వకంగా ప్రజలు చేయూత నివ్వాలి.

ప్రగతి నిరోధకుల విద్రోహులకు జారీ చేసిన అత్యయిక స్థితిని సద్వినియోగం చేసుకోవాలి.

నివేశన స్థలాల మంజూరులో, తదితర విషయాలలో, హరిజనులు తదితర వెనుకబడిన వర్గాలకు ఏవిధమైన ఇబ్బందులు కలిగినా, ప్రజలందరికి ముఖ్యంగా పేదరాలు నియోజకవర్గం ప్రజలకు తీర్చడానికి ఎల్లవేళల కృషి చేయగలను.

యర్లపాటి వెంకటరావు,
పేదరాలు ఎం.ఎల్.ఎ., తెనాలి

ఉదయగిరిలో మంచినీటి కొరత

ఉదయగిరిలో మున్నెన్నడు కనీవిని ఎరుగని నీటికొరత ఏర్పడినది. ఎందరు విచారిస్తున్నారు. గ్రామప్రజలు నీరు దొరకక, మంచినీటికొరకు సుమారు మైలుదూరంవెళ్ళి 'కోనసీరు' తెచ్చుకొంటున్నారు.

ఉదయగిరిలో ప్రభుత్వంవారు బోరింగులను ఏర్పాటు చేశారు. ఈబోరింగులు సక్రమంగా పనిచేయడంలేదు. ఒకటి. రెండు బోరింగులలో మాత్రం కొద్దిగానీరు వస్తున్నది. ఆ నీరు ఎటూ పాలకపక్షవారు వారాఇబ్బందులు పడుతున్నారు.

పశువులకు గడ్డి, నీరు దొరకకఅల్లాడిపోతున్నాయి.

ప్రభుత్వం వారు ఈ విషయమై వెంటనే తగు చర్యలను తీసుకొని గ్రామంలోవున్న బోరింగ్ లన్నింటిని పనిచేసే సక్రమంగా పనిచేసేట్లు సత్వర చర్యలను గైకొనవలెనని కోరుచున్నాను.

ఎస్. ఎం. ఆర్.
ఉదయగిరి, నెల్లూరు జిల్లా

టుబాకో బోర్డు

పొగాకు సాగుచేసే రైతులను, చిన్న వ్యాపారులను స్వార్థపరులనుంచి కాపాడడానికి టుబాకో బోర్డును ఏర్పాటుచేసి సందుకు హర్షిస్తున్నాను.

అయితే, ఏ లక్ష్యంతో బోర్డును స్థాపించారో ఆ లక్ష్యాన్ని పమ్ముచేయడానికి గురిపెట్టబడిందా లేదా, వారి ప్రతినిధులు ఈ బోర్డులో ప్రవేశించారు.

ఈ విషయాన్ని కూలంకషంగా పరిశీలించి, పొగాకు రైతుల ప్రతినిధులను, చిన్న వ్యాపారులను ఈ బోర్డులో సభ్యులుగా నియమించాలి.

ఎం. ఇన్నయ్య,
కోశాధికారి, టుబాకో అసోసియేషన్,
గుంటూరు

విజయవాడ విశేషాలు

రోడ్లపై క్రమశిక్షణ

విజయవాడ పట్టణంలోని వాహనాల రాకపోకలలో క్రమశిక్షణ తీసుకురావడానికి ఇటీవల ఆయాశాఖలకు చెందిన యువకులైన అధికారులు గట్టి ప్రయత్నాలు ప్రారంభించారు. ఆటో రిక్షాల నడకలో పెద్దగా మార్పు కనిపించడం లేదుకాని, సిటీ బస్సుల విషయంలో మాత్రం పెద్దమార్పు కనిపిస్తున్నది.

విజయవాడ రోడ్లపై ఎక్కువ భాగం పెత్తనం చెలాయిస్తున్న ప్రయివేటు రంగంలోని 75 సిటీ బస్సులపై ప్రజలకు ఎంత అదరణవున్నదో, అంతకు మించి ఫిర్యాదులువున్నాయి. ఈ ఫిర్యాదులలో ప్రధానమైనది ఓవర్ టేకింగ్.

ఇటీవల ఒక పది రోజులుగా ఒక బస్సుపై మరొక బస్సు తరిమే దృశ్యాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. (గురువారం రాత్రి బందరు రోడ్డుమీద రెండు వదలక పైబడిన సంఖ్యగల రెండు బస్సులు రోడ్డునంతా ఆక్రమించి బుసలుకొడుతూ వెళ్ళిన దృశ్యం కళ్ళారా చూసిన ఈ విలేకరి పూర్తిగా అదుపులోలేనట్టు వ్రాయలేక పోతున్నాడు.) ఏలూరు రోడ్డు సెంటర్‌లో కాకపోయినా, కొన్నిరోజుల బస్సులు ఇదివరకువలె రోడ్డు మధ్యనకాక, కాలిబాట ప్రక్కనే నిలుస్తున్నాయి. యజమానులలో బహుశా ఏకాభిప్రాయం లేక అధికారులు ఆశించినట్టుగా ఒకే రంగునకాక, ఎదుపు, నీలంరంగులు మందు పసుపు పులుముకున్నాడు. రబ్బరు హారన్లు తుప్పు దులిపిస్తున్నాడు.

బస్సుల రాకపోకల వేళలు, సమయపాటింపు, మన్నిగు వాటిపై అకస్మిక తనిఖీలుజరిపి, ఆదేశాలను ఉల్లంఘించిన బస్సులకు సరుదూరంలో కాక, కొంత సమయం బస్సు నడపడాన్ని నిలిపివేయడంద్వారా శిక్షిస్తున్నట్టు డిప్యూటీ రవాణా కమిషనరు శ్రీ డి. వి. ఎల్. ఎన్. మూర్తి చెప్పారు. ఓవర్‌లోడింగ్‌పై చాలకాలంగా అదుపులో వున్నది. అన్

దక్షిణమధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. DS/W/BZA/16/75

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను సీలు చేయబడిన టెండర్లు 17-9-75 తేదీ గం. 15.00 ల వరకు దిగువ పంతకముదారునిచే కోరబడు చున్నవి.

టెండరు నెంబరు	పనియొక్క పేరు	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్
86/75	పండ్యాల-ప్రపోజ్డ్ ప్లాట్ ఫారమ్ క్వార్టర్లు టైపు ii-4 యూనిట్లు (4 యూనిట్లు ఒక బ్లాకు) మరియు టైపు I-5 యూనిట్లు (5 యూనిట్లు గల ఒక బ్లాకు)	రు. 60,300/-	రు. 1,508/-
87/75	దొనకొండ-ప్రపోజ్డ్ ప్లాట్ ఫారమ్ క్వార్టర్లు టైపు iii-5 యూనిట్లు మరియు టైపు ii-2 యూనిట్లు.	81,000/-	1,450/-

రెండు అయిటములు మాత్రమే

టెండరు ఫారములు కొరకు స్వయంగా పొందగోరితే రు. 10/-, పోస్టు ద్వారా పొందగోరితే రు. 12/-లు చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు బ్రాంచి) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారినుండి పొందవచ్చును. టెండరు ఫారమును ఖరీదుగా పొమ్ము డివిజనల్ కామర్స్ (పి) దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ వారికి లేదా దక్షిణమధ్య రైల్వేలోని ఏ స్టేషను మాస్టరుకైనా చెల్లించి అందుమీదట పొందిన నగదు రసీదు-టెండరు ఫారమల ఖరీదు కొరకు పెట్టుకునే అభ్యర్థనతోపాటు ఇతపరిచైన తెలియపరిచిన అడ్రసుకు పంపాలి. అభ్యర్థనతో టెండరుదారు పూర్తి చిరునామా తెలియపర్చాలి. టెండరుఫారము ఖరీదు వాపసు ఇవ్వబడదు ఇంతకుముందు ప్రకటించబడిన టెండరు నోటీసుకు లోబడి పాక్షికమైన మార్పు అయివున్నది.

టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరి తేదీ	పోస్టుద్వారా... 8-9-75 స్వయంగా ... 15-9-75
ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెల్లించుటకు-ఆఖరు తేదీ	... 16-9-75
టెండరు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ	... 17-9-75 గం. 15-00 లకు
టెండర్లు తెరచు తేదీ మరియు సమయము	... 17-9-75 గం. 15-30 లకు

డివిజనల్ సూపరింటెండెంట్
విజయవాడ

PUB 290/75-76

ఆంధ్రయూనివర్సిటీ ప్రొఫెసర్ సస్పెన్షన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 29—

ఆంధ్ర యూనివర్సిటీ హ్యూమన్ జెనెటిక్స్ శాఖాధిపతి ఎం. ఆర్. చక్రవర్తిని సస్పెండ్ చేస్తూ యూనివర్సిటీ సిండికేటు మొన్న ఆదివారం గంటన్నరపాటు చర్చించి ఇరిపిన అనంతరం తీర్మానించింది. ఆయనపై విద్యార్థులు చేసిన ఆరోపణలను సిండికేటు ఏర్పాటుచేసిన కమిషన్ విచారిస్తుంది.

సమాధానం అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ గోపాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ వరీక్షలలో పాస్ చేయించడానికి చక్రవర్తి డిపార్టుమెంటు విద్యార్థుల నుంచి డబ్బు తీసుకున్నారన్న ఆరోపణలు వున్నాయని. మొదటి సెమిస్టర్ పరీక్షలో డిపార్టుమెంటులోని ఇతర అధ్యాపకులు వేసిన మార్కులను కూడా ఆయన మార్చారని. కొందరు విద్యార్థులకు సమాధాన పత్రాలను అందచేశాడని ఆరోపణలు వచ్చినట్లు చెప్పారు.

కమిషన్ ఈ ఆరోపణల నన్నింటిని విచారిస్తుందని ఆయన అన్నారు. ఈ నెల 25 వ తేదీన శ్రీ చక్రవర్తి వివరాలకు వెళ్ళవలసి వుంది. అయితే ఈ ఆరోపణల కారణంగా ఆయనను యూనివర్సిటీ అధికారులు నిలుపుచేశారు.

ఉపాధి కల్పన పథకాలు

హనుమకొండ, ఆగస్టు 29— ఇటీవల కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో జిల్లా పరిశ్రమల అధికారులు ఏర్పాటించిన కాలూకాలోని నిరుద్యోగులైన 26 మంది యువకులకు స్వయం ఉపాధి కల్పన పథకం క్రింద రకరకాల పరిశ్రమలను, వ్యాపారాలను రిజిస్టరు చేశారు.

జిల్లాపరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సుబ్బారావు, సాంకేతిక నిపుణులు శ్రీ బాలేంద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ సమితి పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ కె. దుర్గారాజం వీరికి తోడ్పడ్డారు.

నల్గొండజిల్లాలో 81 వేల టన్నుల బియ్యం సేకరణ

నల్గొండ, ఆగస్టు 29—1974-75లో జిల్లాలో 85 వేల టన్నుల బియ్యాన్ని సేకరించినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ విలియమ్స్ ఇటీవల పెర్కొడించారు.

ఇంత పెద్ద మొత్తంలో జిల్లాలో బియ్యం సేకరణ మన్నెన్నడూ జరగలేదని. కడచిన ఏడాది 51 వేల టన్నులు మాత్రమె సేకరించామని ఆయనచెప్పారు.

రాబోవుంట కాలంలో జిల్లాలో బియ్యం సేకరణ లక్ష్యం 85 వేల టన్నులు కాగా రాబోవుంటకాలంలోనే 41.5 వేల టన్నులు సేకరించినట్టువివరించారు.

జిల్లాలో ఎంతలా పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని. ప్రజలకు చౌకదుకాణాల ద్వారా బియ్యం చౌకధరలకు లభిస్తున్నవని ఆయన పేర్కొన్నారు.

హరిజనులకు నివేశన స్థలాల మంజూరుకు సంబంధించిన త్వర పరిష్కారానికి చర్యలు గైకొంటున్నట్టు కూడా ఆయన అన్నారు.

ఇందుకు అయిదు లక్షల రూపాయల కేటాయింపడం జరిగిందని ఇప్పటికి లక్ష రూపాయల వ్యయం చేశామని కూడా శ్రీ విలియమ్స్ వివరించారు.

ప్రధానికి మద్దతుగా విశాఖలో నేడే పెద్ద ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 29— ప్రధాని ఇందిరా గాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి మద్దతుగా రేపు ఇక్కడ బ్రహ్మాండమైన ప్రదర్శన నిర్వహణకు సన్నాహాలు పూర్తిఅయినవి.

శనివారం సాయంత్రం ప్రారంభమయే ఈ ప్రదర్శనలో లక్షమంది ప్రజలు పాల్గొనగలరని అనుకొంటున్నారు.

మంత్రి శ్రీ వెంగళరావు-నాయకత్వం వహించే ఈ ప్రదర్శనలో గిరిజన నటుల ప్రతినిధులతో సహా అన్ని సమితుల ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకులు శ్రీ వి. వి. రాజు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొనగలరని అనుకుంటున్నారు.

ఈ ప్రదర్శన నిర్వాహకసంఘం అధ్యక్షులు శ్రీ పాగి సీతారామరాజు ఒక ప్రకటనచేస్తూ ఈ ఊరేగింపులో లక్షమందికి పైగా పాల్గొనగలరని చెప్పారు.

ఈ ఊరేగింపులో గిరిజన నృత్య బృందాలు కూడా పాల్గొనగలవని ఆయన చెప్పారు.

ప్రధాని ఆర్థిక పథకాన్ని సత్వరం అమలుజరపవలసిన ఆవశ్యకత గురించి ప్రజలకు తెలియజేయడమే ఈ ప్రదర్శన లక్ష్యమని శ్రీ సీతారామరాజు వివరించారు.

పేద విద్యార్థులకు విద్యా ఋణాలు

చిత్తూరు జిల్లాలో జాతీయంచేసిన బ్యాంకు పథకం

తిరుపతి, ఆగస్టు 29— చిత్తూరు జిల్లాలో జాతీయంచేసిన బ్యాంకు క్రింద ఒకటి పేద విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు తోడ్పడే నిమిత్తం విద్యా ఋణాల పథకాన్ని ప్రవేశపెట్టింది.

ఈ ఋణం పొందడానికి ఈ క్రింది పేర్కొన్నవారు అర్హులు. పట్టణ ప్రాంతంలో నివశించేవారి కుటుంబం వార్షిక ఆదాయం మూడు వేలకు మించరాదు. అలాగే పల్లె ప్రాంతాలకు చెందినవారి కుటుంబాల వార్షికాదాయం రెండు వేలకు మించకుండా చూడాలి. అంటే ఎకరానికి మించి. మెట్ట అయితే 2.5 ఎకరాలకు మించి వుండరాదు.

డ్యూషన్ ఫీజు చెల్లించడానికి, పుస్తకాలు కొనుగోలు చేయడానికి ఈ ఋణం ఇస్తున్నారు. విద్యాభ్యాసం ముగిసిన తర్వాత విద్యార్థులు స్వయం ఉపాధి పథకాలు ప్రారంభించడానికి ఆర్థిక సహాయం సమకూర్చడం ద్వారా ఈ ఋణాలు తిరిగి చెల్లించేలా బ్యాంకులు తోడ్పడతాయి.

రాపూర్‌లో సూపర్‌బజార్

సెప్టెంబర్ మొదటివారంలో ప్రారంభం కాగలదని

రాపూర్, ఆగస్టు 29— వాణి ధనం క్రింది సెంట్రల్ బ్యాంకులో ఈ నెలలోలోగా 15 వేల రూపాయలు డిపాజిట్ చేసిన వెంటనే సెప్టెంబర్ మొదటి వారంలో రాపూర్‌లో సూపర్ బజార్ ఏర్పాటు కాగలదని డివిజనల్ కొఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ జి. రమణారావు పెర్కొడించారు.

ఇటీవల ఇక్కడ జరిగిన అధికారుల, అనధికారుల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఈ సూపర్‌బజార్ నిర్మాణంలో 40 శాతం ఆదాయవర్గాలకు చెందినవారు వుండాలని అనుకున్నారు.

రాపూర్ తాలూకా సూపర్‌బజార్‌కు జిల్లా సూపర్‌బజార్ నిధులనుండి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం లభించేలా కృషి కూడా శ్రీ రమణారావు పెర్కొడించారు.

కాశీబుగ్గలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ అరెస్టు

ప్రభుత్వం సొమ్ము దుర్వినియోగంచేసినకారణంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పలాస, ఆగస్టు 29— ప్రభుత్వం సొమ్ము అపహరించినందుకు కాశీబుగ్గలో సూర్యారావు అనే శ్రీకాకుళం రిజర్వు పోలీసుదళానికి చెందిన హెడ్ కానిస్టేబుల్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

25 వ తేదీన శ్రీకాకుళంలో జిల్లా పోలీసు కార్యాలయం వారు డిపార్టుమెంట్ బిల్లులనుస్టేట్‌బ్యాంకులో ఇచ్చి నగదు తీసుకొని రావలసిందిగా సూర్యారావునుపంపారు. అతను స్టేట్ బ్యాంకులో 18 వేల రూపాయలు తీసుకొని పారిపోయాడు. దానితో శ్రీకాకుళం పట్టణపోలీసులు అతనిపై కేసును రిజిస్టరుచేసి, జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌లకు ఈ వివరాలపై వర్తమానాలు పంపారు.

ఈ వార్త అందిన వెంటనే కాశీబుగ్గ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎ. ఎస్. ప్రబోధనరావు అతనికోసం తీవ్రంగా గాలించి, ఒక మారుమూల ప్రాంతంలో బ్రాగు పడి వుండగా పట్టుకున్నారు. అప్పుడు ఆ కానిస్టేబిల్ ఏమీ కట్టుకథ చెప్పాడు. శ్రీకాకుళంలో కొంతమంది దుండగులు తనపై దాడిచేసి, చూర్చియా ఇచ్చి స్పృహ తప్పేటట్టు చేశారని. ఆ తర్వాత జేబులో తీసుకొనివెళ్ళి తనవద్ద వున్న మొత్తం డబ్బును అపహరించారని అతను చెప్పాడు.

అయితే పోలీసు డిప్యూటీసూపరింటెండెంట్ అతనిని జాగ్రత్తగా విచారించి నిజం రాబట్టగలిగాడు.

ఇచ్ఛాపురంలో సూర్యారావు దాగుకొన్న ఇంటిలోనుండి 17 వేల రూపాయల నగదు పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. ఆ తర్వాత అతనిని అరెస్టు చేసి రిమాండుకు పంపారు.

గూడూరు పట్టణం మత్స్య అవసరాలు

అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఈశ్వరరాజు హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, ఆగస్టు 29— గూడూరు పట్టణంలో చేపలకొరత తీర్చడానికి కృషి జరుగుతున్నదని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. డి. ఈశ్వరరాజు ఇటీవల ఇక్కడ చెప్పారు.

గూడూరు మత్స్య కార్మికుల సహకార సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ గూడూరు పట్టణానికి రెండు వందల టన్నుల చేపలు, రొయ్యలు అవసరమని. అయితే చెరువులు, కొరువుల ద్వారా అందులో నాల్గవ వంతు కూడా లభించడం లేదని అదనని అన్నారు.

ప్రస్తుతం పట్టణంలో ఏడాదికి సగటున 150 వేల రూపాయల చేపలు, రొయ్యలు అమ్ముడవుతున్నాయని. గూడూరు పట్టణం మత్స్యకార్మికుల వార్షికఆదాయంసగటున 180రూపాయల వేలకు పుంటుందని. అది ఒకవెయ్యి రూపాయలకు పరిపోదని శ్రీ ఈశ్వరరాజు చెప్పారు.

మత్స్య కార్మికుల సమస్యలకు అసిస్టెంట్ డైరెక్టర్ సమాధానమిస్తూ మత్స్య కార్మికుల సహకార సంఘానికి కంట్రోల్ పర్మిట్లు, విద్యుత్, పంటదార సరఫరా చేయవలసిందిగా వాటికి సంబంధించిన అధికారులతో చెప్పగలనని హామీ నిచ్చారు.

మత్స్య కార్మికుల కాలనీ ఏర్పాటు కూడా పరిశీలించగలమని అదనన అన్నారు.

గూడూరు చెరువులో సంవత్సరం పొడవునా నీరు వుండేటట్టు చూడడానికి, దాన్ని ఎక్కువ లోతు చేయవలసిందిగా పబ్లిక్ పనుల్శాఖ అధికారులను కోరగల మనికూడా శ్రీ ఈశ్వరరాజు చెప్పారు.

అంతకుముందు గూడూరు మత్స్యకార్మికుల సహకార సంఘం సభ్యులకు సూపరింటెండెంట్ శ్రీ ఎం. రమణయ్య ఏర్పాటుచేశారు.

సొసైటీ అధ్యక్షుడు, కార్యదర్శులుగా శ్రీ గూడూరు చినవెంకట సుబ్బయ్య, శ్రీ పుర్ని శంకరయ్య ఎన్నికైనారు.

ఫ్యాక్టరీల అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. మాధవరెడ్డి వందనసమర్పణ చేశారు. ఈ సొసైటీలో మొత్తం 104 మంది సభ్యులు వున్నారు.

సభలు—సమావేశాలు

హైదరాబాద్, ఆగస్టు 29— అఖిలభారత సుపరిచిత పాత్రికేయ మిత్రులు శ్రీ కె. కృష్ణమూర్తి మరణానికి సంతాపసూచకంగా ఈ నెల 30 వ తేదీన గాంధీభవన్ మంగళవారం అదనగుటింది. కాపనపల్లి సభ్యులు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ మందిరంలో అధ్యక్షతవహిస్తారు. విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ బి. రామారావు మిత్రులు సంతాప సభ శాఖ మంత్రి శ్రీ మదన్ మోహన్ ప్రసంగిస్తారు ఈ ఉత్సవంలో పాల్గొంటారు.

శ్రీకాకుళంలో జూనియర్ రెడ్‌క్రాస్ శిక్షణ శిబిరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఆగస్టు 29— స్థానిక మునిసిపల్ హైస్కూలులో ఏర్పాటైన జూనియర్ రెడ్‌క్రాస్ కౌన్సిలర్ల శిక్షణ శిబిరానికి పోలీసు అడిషనల్ సూపరింటెండెంటు శ్రీ సి. సోమిరెడ్డి ఇటీవలె ప్రారంభోత్సవంచేశారు.

శ్రీకాకుళం జిల్లా కలెక్టరు శ్రీ టి. మునివెంకటప్ప ఆకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సభలో శ్రీ సోమిరెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ శిక్షణ మంచి పరిణతను పెంపొందింప చేస్తుందని అన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ యుద్ధసమయంలోను, శాంతి సమయంలోను కృషిచేసే గౌరవనీయమైన సంస్థ అని ఆయన పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ శిక్షణలో పాల్గొనే వారికి ఆరోగ్య సూత్రాల గురించి బోధించాలని ఆయన చెప్పారు.

ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ శ్రీ మునివెంకటప్ప మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ ఆశయాలు లక్ష్యాల గురించి ప్రస్తావించారు.

జిల్లా విద్యా శాఖాధికారిణి శ్రీమతి హెచ్. ఎస్. రమిజా బేగం కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ రెడ్‌క్రాస్‌సంస్థకు చెందిన ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవడం అవసరం అని అన్నారు.

సభలో శ్రీ విశ్వనాథం (రిటైర్డ్ హెడ్మాస్టరు) ప్రసంగిస్తూ ప్రతి ఉపాధ్యాయుడు రెడ్‌క్రాస్‌లో శిక్షణ పొందితరువాత విద్యార్థులకు దానిలో శిక్షణ ఇవ్వాలని అన్నారు.

తొలత కలెక్టర్ శ్రీ టి. మునివెంకటప్ప జాతీయ పతాకాన్ని, రెడ్‌క్రాస్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ శిక్షణ శిబిరంలో సుమారు 80 మంది సెకండరీ స్కూలు టీచర్లు పాల్గొంటున్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి శ్రీ బి. ఎస్. రాత్రి వందనసమర్పణ చేశారు.

విశాఖపట్నంలో కళ్ళ జబ్బు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 29— విశాఖపట్నంలో కంటి వ్యాధి విపరీతంగావుంది. ఈ వ్యాధి నివారణకు అవసరమైన రెండు మందులు దుకాణాలలో లభ్యం కావడంలేదు.

కింగ్‌జార్జి ఆస్పత్రి కంటివోగులకు బోట్ పేషెంట్స్‌గా చికిత్స చేస్తున్నారు. దీనికి "సోఫామైసిన్" వాడవలసిందిగా డాక్టర్లు చెబుతున్నారుకాని ఈ మందు పట్టణంలో ఎక్కడా లభించడంలేదు.

తణుకు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

Roc. No. 250/75 A 2 dated 27-8-1975

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు రు. 95,000 లు విలువగల రోడు మరియు డ్రైనింగ్ వాల్సు మొదలగు పనులు చేయుటకు యీ పంచాయతీ మరియు జిల్లా పరిషత్ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి టెండర్లు ది. 12-9-75 వ తేదీ సాయంత్రం గం. 4-00 ల వరకు నరసు పంచాయతీ స్పెషల్ ఆఫీసరువారిచేగాని లేక వారిచే అనుమతిపొందిన మరియొకరిచే గాని తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సాయంత్రం గం. 4.30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఎస్టిమేటు మొత్తమునకు 5% డిపాజిట్లు చెల్లించిన రశీదు టెండరుతో జతపరచవలెను. డిపాజిట్లు చెల్లించని టెండర్లు తీసుకొనబడవు. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవలెను.

(సం) యస్. జగన్నాథరావు
స్పెషల్ ఆఫీసరు,
తణుకు గ్రామ పంచాయతీ.

మీరు కనే కలలను నిజం చేసుకునేందుకు...
సెంట్రల్ బ్యాంక్
స్వప్న యోజన
నెలవారి
డిపాజిట్ ఎంతచెస్తారో అంతకు
2 1/2 రెట్లు అర్జించండి.

60 నెలల వరకు ప్రతి నెలా మరుసు పెట్టండి	తరువాత 35 నెలలపాటు ప్రతినెలా అందుకోండి
రూ 10	రూ 25
రూ 100	రూ 250
రూ 500	రూ 1,250

మరిన్ని వివరాలకు మీకు దగ్గరలో గల సెంట్రల్ బ్యాంకు బ్రాంచికి వెళ్ళండి లేదా వ్రాయండి.
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రజలకు అందుబాటులో
అనువైన పోట్లలోగల బ్యాంక్

PNB/CBI/400/75-A 191

ప్రవేశపెడుతున్నాము!
JAI KISAAN
URAMPHOS
28:28:0
N P K
ఆదర్శమైన రసాయనిక ఎరువు

యూరంఫాస్ 28:28:0 'ఆదర్శమైన రసాయనిక ఎరువు' మీ జవారి డీలరువద్ద దొరుకుతుంది.
● ఇది అన్ని పైరులకు తగిన శక్తివంతమైన కాంపౌండ్ రసాయనిక ఎరువు.
● దీనిలో మొక్క పెరుగుదలకు కావలసిన కీలక పోషక పదార్థములు 56 శాతం ఉంది. అంటే 28 శాతం నత్రజని—మొక్క ఏపుగా పెరగటానికి. మరియు 28 శాతం భాస్వరము—పూర్తిగా కరుగు రూపంలో—వేళ్ళ పెరుగుదలకూ, బాగా గింజ కట్టడానికి.
● సమానమగు ఒకే రకమైన గుళికల వలన పోషక పదార్థములను పొలం అంతటా సమంగా వేయుటకు వీలౌతుంది.
● గుర్తుంచుకోండి! జైకిసాన్ రసాయనిక ఎరువులు తేలిక పసుపు రంగు చేసిన జైకిసాన్ గుర్తుగల దుకాణంలో దొరుకును.

యూరంఫాస్ 28:28:0 అధిక దిగుబడికోసం, పుష్కలమైన లాభాల కోసం

సరిసమానమైన పోషణ ఎక్కువగా కావలసినప్పుడు, మేము సిఫార్సు చేసేది: జైకిసాన్ సంపూర్ణ 19:19:19 ఎన్‌పికె సంపూర్ణ రసాయనిక ఎరువు



జవారి అగ్రోకెమికల్స్ లిమిటెడ్, గోవా
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: బెంగుళూరు, హుబ్లి, కర్నూలు, నాగపూర్, పూనా, సికింద్రాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము : పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంట్, ప్రాజెక్టుల విభాగం

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు.డి., ఎన్.ఎస్. కెనాల్ సర్కిల్, చేకులపల్లి, ఖమ్మం పోస్టు.

TENDER NOTICE NO 8/SE (T)75-76 DATED : 20-8-1975

No. D/W/39/1570M Dt. 20-8-1975

దిగువ పేర్కొన్న పనికి సీలువేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ సర్కిల్, చేకులపల్లి, ఖమ్మంజిల్లా వారిచే చేకులపల్లిలోని తన ఆఫీసులో 30-9-1975 తేదీ మధ్యాహ్నం 3-00 గం. పనికి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలువేయబడిన టెండర్లు స్వీకరింపబడును. తిరిగి అదేరోజు సా॥ గం. 4-00 లకు టెండర్లు తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	సుమారు విలువ	టెండర్ నెంబరు	జి.ఎం.డి. మొత్తము	పని పూర్తి చేయు కాలము	పని కి టెండర్లు పెట్టే అర్హత గల రిజిస్టర్డు కంట్రాక్టర్ల క్లాసు
1	2	3	4	5	6	7	8
		రు.		రు.	రు.		
1.	ఎన్. ఎస్. ఎల్. బ్రాంచి కెనాల్ మైలు 108/0+220 వద్ద యు. టి. నిర్మాణం.	3.36	L.S.	5,700	30.00 + 1.30 అప్పు కం పన్ను	12 నెలలు	క్లాసు III అపైన
2.	ఎన్. ఎస్. ఎల్. బ్రాంచి కెనాల్ మైలు 109/4+000 వద్ద యు. టి. నిర్మాణం.	2.53	L.S.	3,800	30.00 + 1.30 అప్పు కం పన్ను	9 నెలలు	— డిటో —
3.	ఎన్. ఎస్. ఎల్. బ్రాంచి కెనాల్ మైలు 110/0+200 — 110/0+400 వద్ద ఎన్. ఎల్. క్రిడ్డి నిర్మాణం.	1.43	L.S.	2,145	30.00 + 1.30 అప్పు కం పన్ను	6 నెలలు	— డిటో —
4.	ఎన్. ఎస్. ఎల్. బ్రాంచి కెనాల్ మైలు 110/6+165 — 110/6+358 వద్ద క్రాస్ రెగ్యులేటర్ రీడికి మెయిన్ కెనాల్ త్రవ్వకం, పట్టివని.	4.10	L.S.	6,150	30.00 + 1.30 అప్పు కం పన్ను	12 నెలలు	— డిటో —
5.	మైలు 104/0 నుంచి మైలు 105/0 వరకు.	14.72	L.S.	22,100	50.00 + 2.16 అప్పు కం పన్ను	18 నెలలు	క్లాసు II అపైన
6.	మైలు 108/0 నుంచి మైలు 109/0 వరకు.	11.82	L.S.	17,750	50.00 + 2.16 అప్పు కం పన్ను	18 నెలలు	— డిటో —
7.	మైలు రు. 109/0 నుంచి మైలు 110/0 వరకు.	15.85	L.S.	23,800	50.00 + 2.16 అప్పు కం పన్ను	18 నెలలు	— డిటో —
8.	మైలు 110/0 నుంచి మైలు 110/7+608 వరకు.	12.35	L.S.	18,550	50.00 + 2.16 అప్పు కం పన్ను	18 నెలలు	— డిటో —

టెండరు డాక్యుమెంట్లు సప్లయికి వాటి అందు పి అండ్ అక్కౌంట్స్ ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, చేకులపల్లి (ఖమ్మం జిల్లా) పేర, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పేర బ్యాంకు డ్రాఫ్టులతో సహా దరఖాస్తులు 16-9-1975 వరకు అంగీకరింపబడును. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు తిరిగివ్వబడదని దరఖాస్తులు లేదా 16-9-1975 వేళ్ళకు అందిన దరఖాస్తులు తిరస్కరింపబడగలవు. టెండరు డాక్యుమెంట్లు 19-9-75 నుంచి 25-9-75 వరకు కార్యాలయము పనిచేయు రోజులు అనగా ఆఫీసు వేళలలో నరసరావుపేట లభించగలవు. టెండరు డాక్యుమెంట్లు స్థలంలో గాని, తమ అధికారం వారిచే ఎవరైనా ద్వారాగాని పొందవచ్చును. దరఖాస్తు దారులు తమ దరఖాస్తులలో ప్రత్యేకంగా రోడు టెండరు డాక్యుమెంట్లు ఖరీదులోపాటు అడుగుగా రు. 5/-(అయిదు రూపాయలు చెల్లించేవారిని టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపబడవు. టెండరు డాక్యుమెంట్లు నమూనాలో సిద్ధపడినా, అందరికీ సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు.డి. నాగార్జునసాగర్, కెనాల్ సర్కిల్, చేకులపల్లివారు బాధ్యత వహించరు.

2) టెండరు డాక్యుమెంటు ఖరీదు ఏ సందర్భములలోను వాపసు ఇవ్వబడదు.

3) ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లనే తిరస్కరించే అధికారం సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. నాగార్జునసాగర్, లెఫ్ట్ కెనాల్ సర్కిల్, చేకులపల్లి వారికి కలదు.

4) పేరు ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. ఎన్. ఎస్. కెనాల్ సర్కిల్ నారిపేర రు. 50,000 లంపసుమ్ డిపాజిట్‌లు చేసి నిర్దిష్ట పారమాలో అమర్చబడిన బాలు ఇచ్చిన టెండరులు కన్సిడర్ చేయుట (అంటే) పైన సూచించబడిన ఇ. ఎం. డి. మొత్తం 2/3 వంతు చెల్లించే అర్హత కలిగివుండాలి.

ఎర్నెస్టుమనీ డిపాజిట్ ఏ అండ్ అక్కౌంట్స్ ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, చేకులపల్లి (ఖమ్మం జిల్లా) పేర డిమాండ్ డ్రాఫ్టు రూపమున చెల్లింపబడవలెను.

(సం) బి. యస్. గుప్త,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు.డి.
ఎన్. ఎస్. కెనాల్స్ సర్కిల్, చేకులపల్లి.

స్థలము చేకులపల్లి
తేదీ 20-8-1975

వరదలవల్ల బీహారు ముఖ్యమంత్రి

గవర్నర్ 'గృహ నిర్బంధం'

ఇప్పటికీ పాట్నాలో నిలువు లోతు వరద నీరు

పాట్నా, ఆగస్టు 28 — జలమయమైన పాట్నా నగరంలో బీహారు గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారీ, ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథమిశ్రా తమ తమ నివాస గృహాలలో చిక్కుకొనిపోయారు.

వరదలవల్ల టెలిఫోన్ కనెక్షన్లు అన్నీ పూర్తిగా విచ్ఛిన్నం అయిన కారణంగా వారితో సంబంధాలు పెట్టుకొనడానికి నేడు జరిపిన ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు.

రోడ్లు, రైలు—రిలీఫ్ సంబంధాలకు అంతరాయం కలగడంవల్ల మిగిలిన అధికారులతో కూడా సంబంధాలు ఏర్పరచుకొనడానికి వీలులేకపోయింది.

నగరంలో కొన్ని ప్రాంతాలలో వరద నీరు తగ్గుముఖం పడుతుండగా, రాజేంద్ర నగర్ వంటి కొన్ని ప్రాంతాలలో వరద ఎట్టం పెరుగుతున్నది.

ఇప్పటికీ పాట్నా నగరంలో నాలింద మాదిరి వంటి ప్రాంతం నీలుపు లోతు నీటిలో నిండిపోయివుంది.

ఉద్యోగులకు సహాయం

పాట్నా, ఆగస్టు 28— పాట్నాలో వరదకు గురయిన ప్రాంతాలలో నివసిస్తున్న ఎ.టి.జి.ఓలకు 15 రోజుల అడ్వాన్సు జీతాన్ని నేడు ప్రకటించారు.

పాట్నాలో వరదబీభత్సం: విమానంనుంచిప్రధాని పరిశీలన

పాట్నా, ఆగస్టు 29— వరదలకు గురైన పాట్నా నగరాన్ని, ఉత్తర బీహారులోని కొన్ని ప్రాంతాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ధారవెళ్లిన దానికి చెందిన విమానం పైనుంచి పరిశీలించారు.

నీటిలో మునిగిపోయివున్న భవనాలను, ఇళ్లను, ప్రధాని కొద్ది ఎత్తునుంచి విమానంలో తిరుగుతూ చూశారు. ఇళ్ళ కప్పులపైకెక్కి వరద నీటినుంచి తప్పుకోవాలనుకున్న ప్రజలను కూడా ఆమె చూశారు.

పాట్నా నగరంపై విమానంలో తిరుగుతున్నప్పుడు ప్రధాని పెక్కు అడుగుల లోతు నీటిలో పున్న భవనాలను, నదిబాటలను, ఉద్యానవనాలను, రాజభవనాన్ను, పెక్కు అంతస్తుల భవనాలను చూశారు.

ప్రధాని ఢిల్లీ తిరిగి రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 28— ఉత్తర పశ్చిమ దేశంలోని వరద ప్రాంతాలను పరిశీలించి శక్తిమేరకు సహాయపడుతానని హామీ ఇచ్చిన అనంతరం ప్రధాని శ్రీమతి గాంధి నేటి మధ్యాహ్నం తిరిగి న్యూఢిల్లీ చేరుకున్నారు.

రాజ్యాంగ పరిధి లేనందున ఆమె ఒకిస్సాలో పర్యటించలేకపోయారు.

లండన్ క్రికెట్ టెస్టు

లండన్, ఆగస్టు 28— ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల మధ్య నేడిక్కడ ప్రారంభం అయిన నాల్గవ, కడపటి క్రికెట్ టెస్టులో మొదటి రోజున ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టు ఒక వికెట్టు నష్టానికి 280 పరుగులు చేసింది.

వింతలువిశేషాలు

15 శాతం జనాభాలో నపుంసకత్వం

శుక్రవారం, ఆగస్టు 28— దేశంలోని జనాభాలో పది మొదలుకొని పదిహేను శాతం వరకు వేర్వేరు ప్రదేశాలలో నపుంసకత్వం కలవారేనని ఇక్కడి గవర్నమెంట్ ఆసుపత్రిలోని శస్త్రవైద్య విభాగపు డాక్టర్ ఏ. రాజశేఖర్ చెప్పారు. మొత్తం 400 కేసులను పరీక్షించగా అందులో 49 శాతానికి సంబంధించిన వాటిలో పిల్లలు పుట్టకపోవడానికి మగవారిలో నపుంసకత్వమే ముఖ్యకారణమని కనుగొన్నట్లు ఆయన తెలిపారు.

అందులో దాదాపు 60 కేసులకు వైద్య సహాయం కల్పించిన పక్షంలో నపుంసకత్వాన్ని తొలగించవచ్చునని అభిప్రాయపడుతున్నట్లు ఆయన చెప్పారు.

భార్య పుట్టింటికి వెళ్ళివచ్చిన తర్వాత జైలు ప్రాప్తి

కొల్హాపూర్, ఆగస్టు 28— ఇక్కడ ఆనంద గణపతి తాదవ్ అని ఒకాయన వున్నాడు. ఆయన తన భార్య పుట్టింటికి వెళ్ళి ఆమెను ఇంటికి తీసికొని వచ్చాడు. కాని, అతడు ఇక్కడికి రాగానే శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్ళవలసి వచ్చింది. అతడు దాదాపు 5,500 రూపాయల విలువగల బంగారు ఆభరణాలను అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు. బహుశా అతను వాటిని తన మామగారి ఇంటివద్ద దొంగిలించి వుంటాడని నిన్న పోలీసులు చెప్పారు.

సాలు తోడేళ్ళ వధ

గుల్బర్గా, ఆగస్టు 28— ఛత్రపూర్ తాలూకాకు చెందిన కామకపూర్ గ్రామం తోడేళ్ళ ప్రమాదానికి లోనైంది. అవి పెక్కుమంది పిల్లలను తమ పొట్టన పెట్టుకున్నాయి. వయోజనులలో సహా పెక్కుమంది ఇతరులను క్షతగాత్రులను కావించాయి. ఆ గ్రామస్థులు శ్రీ తిమ్మన్నప్ప కుహణాల్ నాయకత్వాన కామలకాసి, క్రిందటి మంగళవారం తెల్లవారుజామున నాలుగు తోడేళ్ళను వధించారు.

విదేశాలలో తెలుగువారి సమస్యలు

సెక్రటేరియెట్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 28— విదేశాలలో తెలుగువారి సమస్యలను పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియెట్ విద్యా శాఖలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పినట్లు రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణారావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

స్పెషల్ డ్యూటీపైన నియమించబడిన అధికారి ఈ విభాగం బాధ్యతలను స్వీకరిస్తారు.

ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యాసంబంధమైన సమస్యల పరిష్కారానికి సాంస్కృతిక సంబంధాల పునరుద్ధరణకు తోడ్పడవలసిందని దేశంలోని, విదేశాలలోని గల ప్రవాసాంధ్రులకు మంత్రి శ్రీ మండలి విజ్ఞప్తిచేశారు.

కర్ణాటక సహకార భూమి అభివృద్ధి బ్యాంక్ ప్రస్తుత సంవత్సరం ఆఖరులోగా 45 వేల ఇరిగేషన్ బావుల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి సంకల్పించినట్లు బెంగుళూరు వార్త.

విజయవాడలో రాష్ట్రస్థాయికాంగ్రెసు కార్యకర్తల సదస్సు

పి.సి.సి. అధ్యక్షునికి కృష్ణాజిల్లా నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 28— ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని దీక్షతో అమలుజరిపే కార్యకర్తల బృందాన్ని సిద్ధంచేసే లక్ష్యంతో ప్రముఖులైన కాంగ్రెస్ కార్యకర్తల సదస్సును విజయవాడలో జరపాలని తలపెట్టారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ సమావేశం రెండు రోజులపాటు నిర్వహిస్తారు.

కృష్ణా జిల్లాకు చెందిన ఎనిమిది మంది కాంగ్రెసు నాయకులు నేడు పి.సి.సి. అధ్యక్షునికి ఈ మేరకు విజ్ఞప్తిచేశారు. విజయవాడ రాష్ట్రానికి కేంద్ర స్థానంలో వున్నందున అక్కడ ఈ సదస్సు జరగాలని వారు అధ్యక్షుకు సూచించారు.

ఈ విజ్ఞప్తి పత్రంపై సంతకాలు చేసిన వారిలో పి. రద్దయ్య, డి. మంత్రి శ్రీ జనమాలు వెంకట్రావు, కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి, కార్మిక నాయకులు శ్రీ కె.ఎం. రావు వున్నారు.

సుమారు 2500 మంది ప్రతినిధులు హాజరుకాగలరని భావించబడుతున్న ఈ సదస్సుకు కాగల వ్యయాన్ని భరించడానికి వీరు తమ అంగీకారాన్ని తెలిపారు. సదస్సు చివరలోజున సుమారు లక్ష మందితో ప్రజాప్రదర్శన జరపాలని, బహిరంగసభ జరపాలని, సభళో ఎ. ఐ. సి. సి. నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొనాలని కూడా వీరు పి. సి. సి. అధ్యక్షునికి సూచించారు.

ముఖ్యమంత్రితో సంప్రతించిన తదుపరి సదస్సు జరిగే తేదీలను నిర్ణయిస్తారు. ఈ సదస్సు సెప్టెంబరు లేదా అక్టోబరులో జరుగవచ్చు.

ఈ విజ్ఞప్తి పత్రంపై సంతకాలుచేసిన ఇతర నాయకులు: శ్రీ సి.హెచ్. రామచంద్రరావు (విజయవాడ సిటీ కాంగ్రెసు కార్యదర్శి). శ్రీ కూనల పూర్ణచంద్రరావు (ఉపాధ్యక్షుడు). శ్రీమతి సి.హెచ్. విద్య. శ్రీ కె. పాపన వీరరాఘవరావు (తిరువూరు సమితి అధ్యక్షుడు.)

'కరెంటు సప్లయిపై ఆంక్షలు విధించేహక్కుబోర్డుకువున్నది'

రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 — రాష్ట్ర విద్యుత్ సప్లయిబట్టం 49 వ సెక్షన్ క్రింద విద్యుత్ పరిపాలన నియమాలు విధించే హక్కు ఎలక్ట్రిసిటీ బోర్డుకు కలదని, వినియోగదారులు ఒప్పందాలకు కట్టుబడి వుండాలని రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుచెప్పింది.

• డివిజన్ బెంచులో రాజ్యాంగిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. సాంబశివరావు, జస్టిస్ టి. వి. జీవన్‌రెడ్డి వున్నారు.

రాష్ట్ర విద్యుత్ బోర్డు విద్యుత్ సప్లయి కోటాలను తగ్గించివేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా అడ్డ ఉత్తర్వులను సవాలుచేస్తూ రాష్ట్రంలో పెక్కుమంది వినియోగదారులు రిట్ దాఖలు చేశారు.

సామూదాయికంగా దాఖలు చేసిన రిట్సును డివిజన్ బెంచ్ కొట్టివేసింది.

భారంవారీ కోటాలను ప్రవేశపెట్టి కోటాను మించి అదనంగా వాడిన ప్రతి అయిదు శాతానికి ఒక రోజు వాడే కరెంటు కోత విధించారు. వినియోగదారు ఇంత వాడుకొనాలని నిర్ణయించిన పద్ధతికి బదులు యూనిట్ 14 పైసలు నిర్ణయించడం జరిగింది.

రాష్ట్రంలో లభ్యమైన విద్యుచ్ఛక్తి పరిధిలో మాత్రమే వినియోగదారులువాడుకొనేటట్లు చేయడానికి ఒక పద్ధతిగా మాత్రమే విద్యుత్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. విధించిన అదనపు చార్జీలు జరిమానాగా పరిగణించడానికి వీలులేదని హైకోర్టు అభిప్రాయపడింది.

ఉన్న విద్యుత్తును పొదుపుగా వాడడం, వినియోగదారులకు న్యాయంగా పున్నంతలో సప్లయి చేయడం, అదే సమయంలో ఏనంతసమర్థవంతంగా గాని, పాక్షికంగా గాని మానివేయవలసిందిగా నత్తిక చేయరాదని విద్యుత్ బోర్డు కోరుకుంటున్నట్లు జారీచేసిన ఉత్తర్వులవల్ల విదితమవుతున్నట్లు కూడా కోర్టు పేర్కొన్నది.

విద్యుత్ బోర్డు లాభాలు సంపాదించే వ్యాపార సంస్థగా వ్యాఖ్యానించడం అనవసరమేకాక అక్రమమని న్యాయస్థానం స్పష్టం చేసింది.

ఎలాంటి లోపాలనైనా, ఇబ్బందులనైనా సరిదిద్దవలసిందని వినియోగదారులకు వ్యక్తిగత స్థాయిలో అధికారులను కోరే హక్కుకలదనికోర్టుస్పష్టం చేసింది.

కొచ్చిన్ పోర్టు ట్రస్టు చెయిర్మన్ శ్రీ ఎ.కె.కె. నంబియార్ పోర్టుకార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసినట్టు కొచ్చిన్ వార్త.

'కేసు తుది నిర్ణయ దశలో వుండగా కోర్టు పరిశీలన నుంచి తొలగింపు'

రాజ్యాంగం39వ సవరణ చట్టం పర్యవసానంపై సుప్రీమ్ కోర్టులో శ్రీ శాంతిభూషణ్ వాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 28— దేశంలోని అత్యున్నత న్యాయస్థానం పరిశీలనలో వుండగా, చెల్లని ఎన్నిక చెల్లుతుందని "కమ సౌంత తీర్పును ప్రత్యామ్నాయంగా ప్రవేశపెట్టడానికి" పార్లమెంటుకు హక్కులేదని శ్రీ రాజనారాయణ్ తరపు న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ నేడు సుప్రీమ్‌కోర్టులో తమవాదన కొనసాగిస్తూ పేర్కొన్నారు.

రాజ్యాంగం 39వ సవరణ చట్టాన్ని సవాలుచేస్తూ, పార్లమెంటు తన రాజ్యాంగ నిర్మాణాధికారాన్ని వినియోగిస్తున్నప్పుడు జుడీషియల్ అధికారంలోని, కోర్టులకు చెందిన సమస్యపై నిర్ణయం గైకొనే అధికారం లేదని ఆయన అన్నారు.

కేసు తుది నిర్ణయం గైకొనే దశకు వచ్చినప్పుడు దాన్ని న్యాయస్థాన విచారణనుంచి తొలగించారని ఆయన అన్నారు.

శ్రీ శాంతిభూషణ్ వాదనలో ఈ దిగువ అంశాలున్నాయి.

రాజ్యాంగాన్ని సవరించే, లేక పునర్నిర్మించే బాధ్యత పొందిన సంస్థ, చెల్లని ఎన్నికను చెల్లుబాటుచేస్తూ శాసనం చేయడానికి వీలులేదు.

రాజ్యాంగాన్ని పునర్నిర్మించడం, లేక సవరించే బాధ్యతను పొందినసంస్థ జుడీషియల్ అధికారాలను చేపట్టి న్యాయస్థానం చెల్లదని ప్రకటించిన ఒక ఎన్నిక [illegible] ప్రకటించడానికి వీలులేదు.

ప్రత్యేకమైన విధి నిర్వహణకు ఆ సంస్థ ఏర్పాటైనది. దానికి అప్పజెప్పిన కర్తవ్యానికి భిన్నంగా వ్యవహరిస్తే, ఆ చర్య చెల్లుతుందా, చెల్లదా?

రాజ్యాంగం 39వ సవరణ చట్టంలోని ఒకటి, నాలుగు క్లాజులు, రాజ్యాంగం 329వ సూత్రం కిందిచిన అంశాలను ప్రధాని, స్పీకర్ ఎన్నికలకు వర్తింపకుండా చేసినవి. అయితే, నాలుగవ క్లాజు మరి కొంత ముందుకు పోయి, ఒక హైకోర్టు తీర్పు రద్దు చేసిన ఎన్నిక చెల్లుతుందని పేర్కొంటున్నది.

ఎన్నిక కాకపోయినా మరే విషయంలో నైనా కోర్టు తీర్పును కొట్టివేస్తూ అమెరికన్ పార్లమెంటు శాసనమేదైనా చేసిందేమో రికార్డులను చూడవలసిందని జస్టిస్ శ్రీ మాధ్యా ఒక దశలో న్యాయవాదిని కోరారు.

ఈ విషయం చూడవలసిందని తన సహచరులను కోరానని, అటువంటి ఉదంతమేదీ కానరాలేదని శ్రీశాంతిభూషణ్ అన్నారు.

బ్రిటిష్ పార్లమెంటు, భారత పార్లమెంటుకుగల అధికారంలో వ్యత్యాసమున్నదని నేటి ఉదయం తమ వాదన ప్రారంభిస్తూ శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

బ్రిటిష్ పార్లమెంటు సార్వభౌమాధికార ప్రతిపత్తి కలిగి ఉన్నది. దానికది అంగీకరించినప్పుడు మినహా మరే విధమైన హద్దులు దాని అధికారాలకు లేవు. భారత పార్లమెంటు అదే ప్రతిపత్తి కలిగి ఉన్నదని చెప్పడానికి వీలులేదు.

రాజ్యాంగంలోని 368 వ సూత్రం ద్వారా పార్లమెంటు అధికారాలను పేర్కొనడం జరిగింది.

రాజ్యాంగ నిర్మాణాధికారంగల భారత పార్లమెంటు ప్రభుత్వ వ్యవస్థలోని వివిధాంగాలకు అధికారాలను పునర్విభజించవచ్చు. అయితే కేవలం ఎగ్జిక్యూటివ్‌కో లేక జ్యూడీషియరీకో మాత్రమే చెందిన అధికారాలను పార్లమెంటు తనకై తానుగా వినియోగించజాలదు.

జస్టిస్ శ్రీ అన్నా అడిగిన ప్రశ్నకు న్యాయమూర్తులలో మెజారిటీ అభిప్రాయం సమాధానమిస్తూ, ప్రభుత్వ వ్యవస్థ వివిధాంగాల మధ్య అధికారాలను అచ్చితమైన విధానాలుగా విభజించడం సాధ్యంకాదని, అయితే ప్రత్యేకించి ఎగ్జిక్యూటివ్‌కే చెందిన అధికారాన్ని లెజిస్లేటర్ వినియోగించడానికి వీలులేదని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

రాజ్యాంగం 39 వ సవరణ జుడీషియల్ స్వభావంగలదే అయినా, అది ఒకరినుంచి కొన్ని తొంగిస్తున్నదే తప్ప శిక్ష విధించడంలేదని జస్టిస్ శ్రీ మాధ్యా అన్నారు.

సవరణదారికారానికి పరిమితి లేకపోతే చెల్లని ఎన్నిక చెల్లుతుందని ప్రకటిస్తే, అలాగే సక్రమమైన ఎన్నిక చెల్లదని ప్రకటించడం కూడా జరగవచ్చు

ఒక లెజిస్లేటర్ జ్యూడీషియల్ అధికారాన్ని వినియోగించినప్పుడు సహజ న్యాయసూత్రాన్ని అనుసరించి, ఆ అధికారాన్ని వినియోగించేముందు ఉభయ పక్షాల వాదనను వినితీరాలని ఉన్నదా అని జస్టిస్ శ్రీ అన్నా ప్రశ్నించారు.

సాధారణ సూత్రానికి కేవలం ఒక మినహాయింపు వల్ల రాజ్యాంగ మౌలిక స్వరూపం దెబ్బతింటుందా అని జస్టిస్ శ్రీ మాధ్యా ప్రశ్నించారు.

చెల్లని ఎన్నిక చెల్లుతుందని ప్రకటించే అధికారం పార్లమెంటుకు ఉండడమో, లేకపోవడం అనే రెండే పుంటాయి. అలాంటి అధికారం దానికి వుంటే దానిని ఒకరి విషయంలో, ఇద్దరి విషయంలో లేక అందరి విషయంలో వినియోగించవచ్చు.

శేషావతారం భారతి (ప్రాథమిక హక్కులు) రెండు తీర్పు నుంచి ఉదహరిస్తూ, రాజ్యాంగంలోని కొన్ని భాగాలు అత్యంతావశ్యకాలని, మిగిలినవి కావని జస్టిస్ శ్రీ మాధ్యా గుర్తించారని న్యాయవాది పేర్కొన్నారు.

రాజ్యాంగం గురించి మూడు రకాల దృక్పథాలున్నాయని రాజ్యాంగంలోని సూత్రాలన్ని ఒకటేననేది ఒక దృక్పథం. పార్లమెంటులోని కొన్ని భాగాలు మౌలికమని, వీటిలోనహా అన్నిటిని పార్లమెంటు సవరించవచ్చునని రెండవ దృక్పథమని, మౌలిక లక్షణాలను మార్చే, లేక నిర్మూలించే అధికారం పార్లమెంటుకు లేదనేది మూడవ దృక్పథమని న్యాయవాది అన్నారు.

ప్రాథమిక హక్కుల కేసు తీర్పులోని సూత్రాన్ని వర్తింపచేస్తే, రాజ్యాంగం మౌలిక సూత్రాలను పార్లమెంటు మార్చజాలదనేది సుస్పష్టం. జుడీషియల్ నిర్ణయాలన్నిటిలో తుదినిర్ణయాధికారంగల సుప్రీమ్ కోర్టు అధికారాలను తీసివేస్తున్నది గనుక రాజ్యాంగం 39 వ సవరణ మౌలిక స్వరూపాన్ని మారుస్తున్నదని న్యాయవాది పేర్కొన్నారు.

ప్రాథమిక హక్కుల కేసులో వివిధ న్యాయమూర్తుల రూలింగ్‌లను ఉదహరిస్తూ, రాజ్యాంగ నిర్మాణాధికార పనిమీద రాజ్యాంగంలో "సవరణ" అనే దాని పరిమితి ఆ కేసులోని ప్రధానాంశం అని న్యాయవాది అన్నారు.

మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించిన ప్రతి శాసనం రాజ్యాంగం "సవరణ" కాకూడదనే తన వాదాన్ని సమర్థించుకోవడానికై "రాజ్యాంగం" అనే దాని అర్థమేమిటో ఇప్పుడు మన్యమని ఆయన అన్నారు.

శేషావతారం భారతి కేసులో 13 మంది జస్టిస్ శ్రీ అన్నా అడిగిన ప్రశ్నకు న్యాయమూర్తులలో మెజారిటీ అభిప్రాయం ప్రకారం రాజ్యాంగంలోని అత్యావశ్యకమైన భాగాలను సవరణ ద్వారా తొలగించరాదు, మార్చరాదని న్యాయవాది అన్నారు.

రాజ్యాంగంలోని మౌలిక లక్షణాలుగా దిగువవాటిని ఆయన పేర్కొన్నారు:

అధికారాల విభజన, స్వతంత్ర ప్రతిపత్తిగల జుడీషియరీ పాత్ర, చట్టం దృష్టిలో అందరూ సమానులేననే సూత్రం, న్యాయవిచారణ, స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలలో ప్రజాస్వామ్యం, సమానత్వానికి ప్రాధాన్య మిచ్చే రిపబ్లికనిజం, రాజ్యాంగ ఆధిపత్యంలోని రాజకీయ న్యాయం.

అత్యంత పరిస్థితి కాలంలో కూడ సాగుతుందని కోర్టు ప్రకటించిన పౌరులందరు శాసనం దృష్టిలో సమానమనే సూత్రాన్ని ఈ రాజ్యాంగ సవరణ ఉల్లంఘిస్తున్నదని శ్రీ శాంతిభూషణ్ వాదించారు.

జస్టిస్ శ్రీ అన్నా ప్రశ్నకు సమాధానమిస్తూ, శాసనం దృష్టిలో పౌరులందరూ సమానమే అనే సూత్రం లేకుండా ప్రజాస్వామ్యాన్ని ఊహించడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

సంక్షుప్త వార్తలు

బాలసంచాపై నిషేధం సమస్య

న్యూఢిల్లీ, ఆగస్టు 29— దీపావళికి బాణసంచా కాల్పులను నిషేధించేయోచన ప్రభుత్వానికి లేదనిహోంమంత్రి శ్రీప్రహ్మానందరెడ్డి శుక్రవారం లోక్‌సభకు ప్రతినిధివర్గానికి నిన్న హామీ ఇచ్చారు. ఈ నిషేధం సంభవమంటూ వచ్చిన వదంతులను ఈ ప్రతినిధివర్గం హోంమంత్రి దృష్టికి లేగా ఆయన ఈ హామీ నిచ్చారు.

బాగ్దాద్‌లో ఇండియా అనుకూల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 29— తమ మిత్రదేశమైన ఇండియా, ఆదేశపు ప్రజలు సాగిస్తున్న దేశాభివృద్ధి కృషిపట్ల తమ పూర్తిమద్దతును ప్రకటిస్తూ ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో గత 25 వ తేదీన 15 వేల మంది ప్రజలు ప్రదర్శనలు జరిపినట్టు బాగ్దాదు వార్తలు సూచిస్తున్నాయి.

ఆఫీసర్ల రిటైర్‌మెంటు

హైదరాబాద్, ఆగస్టు 29—అసమర్థులు, అవినీతిపరులైన ఆఫీసర్లను తొలగించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ముగుడు ఆఫీసర్లను నిర్బంధంగా రిటైరుచేయడం జరిగింది.

వారు మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి (శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ), ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి. మోహన్ సింగ్ బజాజ్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఎం. ఎ. రజాక్.

సినాయ్‌పై ఒప్పందానికి ఈజిప్టు సంసిద్ధత

అరెగ్రాండ్రియా, ఆగస్టు 29—సినాయ్‌లో సేనలసమస్యపై ఇజ్రాయిల్‌తో ఒప్పందం కుదరనున్నదని, దానిపై సంతకంచేయడానికి ఈజిప్టు సిద్ధంగావున్నదని ప్రెసిడెంట్ సాదత్ నేడు ప్రకటించారు.

ఈజిప్టు నాయకునితో సంప్రతింపుల కోసం కిసింజర్ నాల్గవసారి రాగా ఆయనతో మాట్లాడుతూ ఈజిప్టుకు సంబంధించినంత వరకు శాశ్వతం ఏమీ లేదని అన్నారు.

డాక్టర్ కిసింజర్ మధ్యాయిదా ఒప్పందాన్ని వెంట తీసుకొని వచ్చారు.

అమ్మాయిదా అనేకసార్లు సవరణలకు గురైంది.

సినాయ్‌లో ఇజ్రాయిలీ దళాలు తూర్పు పైపుగా 43 కిలోమీటర్లు వెనుకకు పోవాలని ఆ ముసాయిదా నిర్దేశిస్తున్నది.

ఆదివారంగాని, సోమవారం గాని ఒప్పందం జరిగే అవకాశం హెచ్చుగా కలదని ప్రెసిడెంట్ సాదత్ అన్నారు.

ధరల పెరుగుదల దృష్ట్యా బడుగుదేశాలకుసహాయం

సంపన్న దేశాలు సమకూర్చాలని అలీన రాజ్యాల విదేశాంగ మంత్రుల ఏకాభిప్రాయం

లిమా, ఆగస్టు 29—తమ ముడిసరకులను, ఉత్పత్తులను పెంచి ధరలు లభిస్తున్నందున అధిక లాభం పొందుతున్న దేశాలు, వెనుకబడిన దేశాలకు ఈ ధరల భారం ఫలితంగా దిగుమతులకు హెచ్చు ధనాన్ని చెల్లించవలసి వస్తున్న దేశాలకు ధారాన్ని తగ్గించాలన్న సాధారణ అభిప్రాయం ఇక్కడ జరుగుతున్న అలీన దేశాల విదేశాంగమంత్రుల సమావేశంలో వ్యక్తమైనది.

నిన్న ఈ దేశాల విదేశాంగ మంత్రుల మధ్య జరిగిన చర్చలలో ఈ అభిప్రాయం వ్యక్తమైనది.

అలీన దేశాలమధ్య పరస్పర సహకార కార్యక్రమాల నిమిత్తం అయిదు నిధులను ఏర్పరచాలని హవానా నిన్నటి సమావేశం నిర్ణయించింది. ఈ నిధులలో 'సంపీదావ నిధి, బఫర్ నిల్వనిధి అన్నవి ముఖ్యమైనవి.

మధ్య ప్రాచ్యం సమస్య

మధ్య ప్రాచ్యం సమస్యలపై ఆమోదించవలసిన తీర్మానం విషయంలో నిన్నటి సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ సమస్యపై సమావేశం అధ్యక్షుడు ఏర్పాటు చేయవలసిన కమిటీలో ఉంచవలసిన దేశాల విషయంలో ఎత్తివిధులమధ్య అభిప్రాయభేదాలు ఉత్పన్నమయ్యాయి. కమిటీ ఏర్పాటు విషయంలో ఏకాభిప్రాయం కుదరనిపక్షంలో ఈ సమస్య నేరుగా విదేశాంగమంత్రుల పరిశీలనకు వెడుతుంది.

నిన్నటి సమావేశంలో భారత విదేశాంగ మంత్రి శ్రీ వజపాయ్ ప్రసంగిస్తూ అక్రమిత ప్రాంతాలనుంచి ఇజ్రాయిల్ వైదొలగాలని, లేనిపక్షంలో ప్రపంచ ప్రజాభిప్రాయం ఎదుట దోషిగా నిలుచుటలని వస్తుందని హెచ్చరించారు.

జాంబియా ప్రతినిధి ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా, రొడీషియా, నమీబియాలలో మెజారిటీపాలన సూత్రానికి శ్వేతజాతుల వారు అంగీకరించనిపక్షంలో ఆఫ్రికా ఖండపు దక్షిణ ప్రాంతమంతా వియత్నాంగూరి బోరాటాలు చెలరేగే ప్రమాదం వున్నదని హెచ్చరించారు.

లిమా సమావేశ భవనంలో బాంబు ప్రేలుడు

లిమా, ఆగస్టు 29— అలీన రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం జరగనున్న భవనంలో నిన్న ఒక బాంబు ప్రేలినది. ఈ ప్రేలుడువల్ల భవనానికి స్వల్ప నష్టం సంభవించినా, ఎవరికీ గాయాలు తగిలలేదు. బహుశా ఇది దేశవాళీబాంబులయి ఉండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ప్రేలుడుకు కారకులెవరైనదీ తెలియరాలేదు.

వెట్టిచాకిరి రద్దు

(1 వ పేజి తరువాయి)

ఈ పద్ధతి ప్రకారం (1) వస్తు రూపంలోగాని, నగదు రూపంలోగాని ఋణవాత ఇచ్చిన అప్పుకు బదులు ఋణగ్రహీత స్వయంగా గాని, కుటుంబ సభ్యులలోగాని ఋణగ్రహీతకు జీతం లేదా నామమాత్రపు జీతంతో కాయకష్టం చేసి ఋణం తీర్చుకొనడం.

(2) పైనచెప్పిన పద్ధతిలో కాయకష్టం లేదా స్వయంగా సేవచేయడంలో జీతం మైతే ఋణగ్రహీత తీసుకున్న నగదును గాని లేదా తీసుకొన్న వస్తువు విలువను గాని చెల్లించవలసి వుంటుంది.

ఆర్డినెన్స్ అమలులోకి వచ్చిన తేదీ లగాయిటు వెట్టిచాకిరి చేస్తున్న ఏ వ్యక్తి ఎలాంటి నగదు రూపంలోగాని, వస్తు రూపంలోగాని ఏమీ చెల్లించనక్కరలేదు.

వెట్టిచాకిరి పద్ధతి క్రింద ఆర్డినెన్స్ అమలులోకివచ్చిన తేదీ తరువాత నగదు రూపంలోగాని, వస్తురూపంలోగాని చెల్లించిన మొత్తాన్ని కోర్టు ఉత్తర్వులు లేదా దావాలవల్ల వసూలుచేసుకొనడానికి వీలు లేదు. ఋణగ్రహీతగాని, కుటుంబ సభ్యులుగాని తీసుకొన్న సొమ్ముకు ఎలాంటి కాయకష్టానికి కట్టుబడనక్కర లేదు.

ఆర్డినెన్స్ అమలుకావడానికి ముందు వెట్టిచాకిరి విధానంక్రింద ఋణగ్రహీత తీసుకొన్న అప్పును చెల్లించడానికి బదులు కాయకష్టం చేయడం రద్దవుతుంది,

అదేవిధంగా ఆర్డినెన్స్ అమలుకావడానికి ముందు వెట్టిచాకిరి పద్ధతి క్రింద ఋణగ్రహీత నగదు రూపంలోగాని, వస్తురూపంలోగాని తీసుకొన్న మొత్తాన్ని ఆర్డినెన్స్ అమలు కావడానికి ముందు చెల్లించకపోయినట్లయితే రద్దు అవుతుంది.

వెట్టిచాకిరి పద్ధతి క్రింద పద్దేళ్లనాడు చెల్లించవలసిన దాకీ పూర్తిగా చెల్లించినట్టు పరిగణించబడుతుంది.

అప్పీల్స్, రివిజన్స్, అప్పు, ఇప్పు అమలుఉత్తర్వులో సహా అన్ని దావాలు, తీర్పులు ఋణగ్రహీత నుంచి దాకీ వసూలుచేసుకొనడానికి ఆర్డినెన్స్ జారీ కావడానికి ముందు కోర్టులో పరిశీలనలో వున్నట్టయితే రద్దుఅవుతాయి.

తీసుకున్నదాకీ చెల్లించని కారణంగా కోర్టు డిక్రీల నిర్వహించబడిన ఋణగ్రహీతను విడుదల జేస్తారు.

ఋణం చెల్లించి తీరాలని ఏ ఋణగ్రహీత అయినా వత్తిడిచేస్తే శిక్షార్హుడవుతుంది. అంతేగాక వెట్టిచాకిరి పద్ధతి క్రింద వస్తురూపంలోగాని నగదురూపంలోగాని ఎవరైనా చెల్లించినగాని శిక్షార్హులు అవుతారు.

వెట్టిచాకిరి క్రింద దాకీ చెల్లింపజేయడం వత్తిడిచేసినా, చెల్లించినా ఏడాది జైలుశిక్ష లేదా రు. 500 జరిమానా లేదా రెండు శిక్షలు విధించవచ్చును.

ఈ ఆర్డినెన్స్‌క్రింద రద్దయినట్టు పరిగణించబడిన ఋణాన్ని తీర్చడానికి ఋణగ్రహీత ప్రయత్నించకూడదు.

పెనిబంధనలను ఉల్లంఘించి నట్టయితే ఏడాది వరకు జైలుశిక్ష విధించడానికి అవకాశాలుగల శిక్షను, రు. 500 జరిమానా విధించడానికి అవకాశాలుగల జరిమానా గాని లేదా రెండుగ

ప్రధాని పథకం అమలుకై అన్నిస్థాయిలలో కమిటీలు

పి. సి. సి. లకు కాంగ్రెసు అధ్యక్షుని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 29—ప్రధాని ప్రతిపాదించిన ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పర్చడానికి రాష్ట్రం, జిల్లా, గ్రామ స్థాయిలలో అధికారులు, అనధికారులతో కమిటీలను నియమించాలని కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ బరువా ఆదేశించారు.

పి. సి. సి. లకు ఆయన నిన్న మార్గదర్శక సూత్రాలను పంపుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఆ తర్వాతలో కమిటీలను నియమించవచ్చునని, బిల్లులచేయడం అవసరమైతే వెంటనే చేయాలని, ఆర్డినెన్సు జారీచేయడం మంచిదని కూడా పేర్కొన్నారు.

నియమించిన కమిటీలను జాగరూకతతో, ప్రభుత్వస్థాయిలోను గైకొన తగు చర్యలను ఆదేశించడానికి, స్వచ్ఛంద సంస్థలు గైకొని కార్యక్రమాలను అమలుపర్చాలని, ప్రభుత్వాన్ని అవసర మైన రికార్డులు దాఖలుచేయవలసిందిగా ఆదేశించే అధికారాలు వుండాలని, కమిటీల అధీనంలోగల ప్రాంతాలలో పర్యటించి సాక్ష్యాలు పేర్కొనే అధికారం వుండాలని కూడా కాంగ్రెసు అధ్యక్షుడు పి. సి. సి. లకు పంపిన మార్గదర్శక సూత్రాలలో పేర్కొన్నాడు.

మద్రాసులో తాకట్టు కొట్టు దోపిడి

మద్రాసు, ఆగస్టు 29—ఇక్కడ వస్తువులను తాకట్టు పెట్టుకొని అప్పులు ఇచ్చే వ్యాపార సంస్థలో దొంగలు 2 లక్షల 18 వేల రూపాయలు విలువచేసే నగలు, ఆభరణాలను అపహరించుకొనిపోయారని పాపు యజమాని పోలీసులకు చేసిన పిర్యాదువల్ల తెలుస్తున్నది.

ఏడు ఎకరాలలో గంజాయి పంట స్వాధీనం

ఖమ్మం జిల్లాలో అధికారుల చర్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, ఆగస్టు 29—ఖమ్మం జిల్లా కాలాని లక్ష్మీదేవిపల్లి, హన్నుదాట్ గ్రామాలలో గంజాయిని పండిస్తున్నట్లు వచ్చిన సమాచారంపై ఖమ్మంజిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ వి. కె. అగ్నిహోత్రులోను, ఎక్సయిజ్ సిబ్బందితోను కలసి దాడులుజరిపి, గంజాయి పంటను స్వాధీనం చేసుకున్నారు.

గంజాయిని ఆ గ్రామాలలో మొత్తం ఏడు ఎకరాల విస్తీర్ణంలో పండిస్తున్నారు. ఆ పంట పూర్తిగా పండిన పక్షంలో అది సుమారు నాలుగున్నర లక్షల రూపాయలు విలువచేస్తుందని అంచనా. గంజాయిని అక్రమంగా పండిస్తున్న వ్యక్తులను అరెస్టు చేశారు. వారిపై ప్రాసిక్యూషన్లు ప్రారంభించడం కూడా జరిగింది.

గ్వాలియర్ రాజప్రాసాదంలో నిక్షిప్తమైన గుప్తసంపద

న్యూఢిల్లీ, ఆగస్టు 29— గ్వాలియర్‌కు చెందిన శ్రీమతి విజయరాజె సింధియా, మరికొందరు మాజీ రాజ కుటుంబీకుల ఇళ్ళపై ఆదాయం పన్ను అధికారులు జరిపిన దాడులలో పెద్ది ఎత్తున పన్ను ఎగవేసినట్టు, గుప్త సంపద వున్నట్టు తేలిందని అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

పెద్దమొత్తంలో డబ్బును మోసపు పద్ధతుల ద్వారా విదేశాలకు బదిలీచేసినట్టు విపరాలు తెలిపే పత్రాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

గ్వాలియర్ ప్రాసాదంలో జరిపిన సోదాలలో అధికారులు 53 లక్షల రూపాయల విలువైన 53 క్వింటాళ్ళ వెండి, వెండి వస్తువులు కనుగొన్నారు.

ప్రాసాదంలోని ఉక్కు గదిలో వున్న ఆభరణాలను, వెండి బంగారం విలువకట్టే ప్రమాణంచేత విలువకట్టిన్నారు. 40 శాతం వరకు లెక్కగట్టగా దాని విలువ 35 లక్షల రూపాయలని తేలింది.

ప్రాసాదంలో లభించిన వెండి, వెండి వస్తువుల విలువ, సంపద రిపోర్టులో చూపించిన దానికి రెండురెట్లు మించి వుంటుందని అధికారుల వద్ద వున్న సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

అలాగే ఆభరణాల విలువకూడా అధికారులకు రికార్డులలోచూపించిన దానికన్నా ఎక్కువగా వుంటుంది.

దేవనలో సింధియా కుటుంబానికి సన్నిహితులైన ఒక కుటుంబానికి చెందిన ఇంటిలోను, బొంబాయిలోని బ్యాంకులోను అధికారులు సోదాజరుపగా, 3.30 లక్షల రూపాయల విలువైన వెండి, వెండి వస్తువులు లభించాయి.

బొంబాయి, పూనా ఇతరచోట్ల సింధియాలకుగలఇళ్ళు, వాణిజ్య సంస్థలలో స్వాధీనంచేసుకున్న పత్రాలలో, కూడ పెద్దమొత్తంలోసొమ్మును మోసపు పద్ధతుల్లోద్వారా పొరుగు దేశానికి బదిలీ చేసినట్టు వెల్లడైంది.

సొమ్ము, ఆస్తులు పెక్కు ట్రస్టులకు బదిలీ చేసినట్టు కూడా పత్రాలనుబట్టి తెలిసింది.

ఈ కుటుంబాలు నిర్వహిస్తున్న ట్రస్టులు తమ ఆదాయం, సంపద వివరాలను సక్రమంగా చూపించడం లేదని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

తమ స్వంత కంపెనీలలోనే వివిధ లావాదేవీలు జరపడం ద్వారా సింధియాలు పెద్దమొత్తంలో పన్నులు ఎగవేసినట్టు కూడా తేలింది.

ప్రసాదంలో సోదా కొనసాగుతున్నది. భూగర్భంలోగాని, ప్రాసాదం ఆవరణలోగాని బంగారం, ఆభరణాలు నిక్షిప్తంచేసి వున్నాయో లేదో తెలుసుకునేందుకు అధికారులు విపులంగా రప్పించారు.

సాంకేతిక రంగంలో పెరూ, ఇండియాలమధ్య సహకారం

ఒప్పందంపై లిమాలో ఉభయదేశాల విదేశాంగమంత్రుల సంతకాలు

లిమా, ఆగస్టు 29— శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఇండియా, పెరూల మధ్య సహకారానికి సంబంధించినద్వైపాక్షిక ఒప్పందంపై భారతవిదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, పెరూ విదేశాంగ మంత్రి డిటాపల్ విన్న సంతకాలుచేశారు.

ఈ సందర్భంగా చేసిన ప్రసంగాలలో ఉభయదేశాల మధ్య మహాద్భుత సంబంధాలను వారు ప్రస్తావించారు.

అలీన సిద్ధాంతం ప్రస్తుతం ప్రధాన పట్టానికి చేరిందని, ఈ ఘట్టంలో వివిధ రంగాలలో అలీన రాజ్యాల మధ్య సహకారం పెంపొందడం అవసరమని, ఈ ఒప్పందం దీనికి తార్కాణమని శ్రీ చవాన్ అన్నారు. సాంకేతిక విజ్ఞాన రంగంలో తమ గుత్తాధిపత్యాన్ని పరిరక్షించుకొనడానికి అగ్రరాజ్యాలు ప్రయత్నిస్తున్నాయని, అలీనరాజ్యాలు సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొనకపోతే వాటి భవిష్యత్తు నిరాశాజనకంగా ఉండగలదని హెచ్చరించక తప్పదని ఆయన అన్నారు.

పెరూ విదేశాంగ మంత్రి డిటాపల్ ప్రసంగిస్తూ శాస్త్ర, సాంకేతిక, విజ్ఞానరంగాలలో ఇండియా సాధించిన అభివృద్ధి ప్రశంసనీయమని అన్నారు.

ఈ ఒప్పందం ప్రకారం వైద్యం, వ్యవసాయం, గనుల త్రవ్వకం వంటి రంగాలలో అణుశక్తి వినియోగానికి సంబంధించి పెరూ ఇండియానుంచి సహాయం పొందగలదని, ప్రత్యామ్నాయంగా మత్స్య పరిశ్రమాభివృద్ధిలో ఇండియాకు తోడ్పడగలదని తెలుస్తున్నది.

బంగ్లాదేశ్ విదేశాంగమంత్రితో శ్రీ చవాన్ చర్చలు

అలీన రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరైన వివిధ దేశాల ప్రతినిధుల గౌరవార్థం తాను ఏర్పాటు చేసిన విందు సందర్భంగా భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ మొన్న బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబూ సయీద్ చౌదురినికలుసుకున్నారు. లిమా సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అంశాలపైన, ఉభయదేశాలకు ఆసక్తిగల అంశాలపైన వీరిరువురు చర్చలు జరిపారు.

అనంతపురం జిల్లాలో 44 చెరువులకు గండ్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29—వర్షాభావ ప్రాంతమైన అనంతపురం జిల్లాలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షం వలనంగా హిందూపురం, పెనుగొండ తాలూకాలలోని అనేక చెరువులకు గండ్లు పడడమే కాక, ధర్మవరం-బెంగుళూరు సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలకు కూడా అవరోధాలు కలిగాయి. పెనుగొండ తాలూకాలో 37 చెరువులు హిందూపురం తాలూకాలో 7 చెరువుల కట్టలకు గండ్లు పడ్డాయి.

ఆ జిల్లా శాసనసభ్యులు ముగురు ఈ సంగతిని ముఖ్యమంత్రి దృష్టికి విన్నవించుకున్నారు. గండ్లను పూడ్చి కట్టలను వెంటనే తీసుకొని, ఆ తాలూకాలలోని పంటలను ఇంకా ఎక్కువ నష్టం జరగకుండా నివారించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

వెంటనే పరమ్మరు పనులు ప్రారంభించవలసిందిగా ఒక చీఫ్ ఇంజనీర్‌ను ఈ వానలవల్ల నష్టపడిన ప్రాంతాలకు పంపించవలసిందిగా ముఖ్యమంత్రికి శాసనసభ్యులు శ్రీ జి. సోమశేఖర్, పి. చెంచురెడ్డి, సి. నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

నిజాంపేట ఆస్పత్రిలో అద్భుత శస్త్రచికిత్స

హైదరాబాద్, ఆగస్టు 29— గుండెపై నలుగు కత్తిపోట్లు, ఊపిరితిత్తులపై మూడు పోట్లతో గురైన 20 సంవత్సరాల యువకుడికి ఇక్కడ రాయ్‌పేట ఆస్పత్రిలో వైద్యులు విజయవంతంగా ఆపరేషన్ చేశారు.

ఇలాంటి ఆపరేషన్ దేశంలో జరగడం ఇదే మొదటిసారి అని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ నిన్న ఇక్కడ విలేకరులకు తెలిపారు.

ఏనుగు కాలుక్రిందపడి ఛాతీ అంతా దెబ్బతిన్న మరొక మధ్య వయస్కునికి ప్రత్యేకమైన చికిత్స జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు.

ఆస్పత్రిలో చూపించిందపడిన సొంత పరికరాలతో, సొంత పద్ధతిలో దెబ్బతిని అంటుకుపోయిన ఛాతిని పైకి లాగగలిగినట్టు డాక్టర్ అన్నపూర్ణ తెలియజేశారు.

ఛాతీ అంతా దెబ్బతిన్న రోగిని విడుదల చేయడానికి ముందు క్షుణ్ణపరీక్ష జరపడం ఉపయోగించినట్టు కూడా ఆయన పేర్కొన్నారు.

పరంగల్‌నుంచి క్విక్‌మెయిల్ సర్వీసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

పరంగల్, ఆగస్టు 29— 1975 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి పరంగల్, హన్మకొండ పోస్టాఫీసుల నుంచి అన్ని రాష్ట్రాంతరాజధానులకు 'క్విక్ మెయిల్—సర్వీసు'ను ప్రారంభిస్తున్నారు. ఇందులోనికి కరం సి పెంటు పోస్టాఫీసులలో ప్రత్యేకతపాలు సౌకర్యం ఏర్పాటు చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ప్రాజెక్టు వింగ్

ఆఫీసు ఆఫ్ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, యన్.యస్. కెనాల్స్ డివిజన్. I. నందిగామ

షార్టు చిట్ టెండరు నోటీసు నెం. 15/75-76

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను విడివిడిగా సీలువేసిన టెండర్లు అర్హతగల పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన సంస్థలనుంచి 17-9-1975 తేదీ సా॥ గం. 4-00 ల వరకు దిగువనంతకము దాఖలిచే కోరబడుచున్నవి. తిరిగి అదే రోజు సా॥ 4-30లకు అప్పటికి హాజరుగా వున్న టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

క్రమ నెంబరు	పని యొక్క పేరు	పనుల యొక్క సుమారు విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్ రూపాయలు	టెండర్ ఫారం అమ్మే తేదీ	టెండర్ దాఖలు చేసే తేదీ	పని పూర్తి కాలము	కంట్రాక్టు పద్ధతి
1	2	3	4	5	6	7	
	యన్. ఎస్. లెఫ్ట్ కెనాల్ యొక్క బ్రాంచు 16 లో పనులు.						
1.	కంచెల మేజరుయొక్క నవాబ్‌పేట పైనరు క్రింద మునగచెర్ల సబ్‌మైనర్ యొక్క కి.మీ. 0.00 నుంచి 2.246 వరకు ఎర్త్‌వర్కు ఎక్స్‌కావేషన్ మరియు 18Nos. డ్రాపులు 1 పైపు కల్వర్టు మరియు 8 Nos. పైపు స్లూయిసెస్ నిర్మించుట	43,000/-	720/-	12.65	6 నెలలు	L. S.	
2.	—డిటో— కి. మీ. 2.246 నుంచి 3.861 వరకు. మరియు 8 Nos. డ్రాపులు. 1No. కల్వర్టు మరియు 7 Nos. స్లూయిసెస్ నిర్మించుట	40,000/-	600/-	12.65	॥	L. S.	
3.	ఏలూరు మేజరుపై కి.మీ. 0/0 నుంచి కి.మీ. 10-198 వరకు పైపు స్లూయిసెస్ 2 Nos: డి పి ఎస్ - 6 Nos: హెడ్ స్లూయిసెస్ 2 Nos. నిర్మించుట	32,000/-	480/-	12.65	4నెలలు	L. S.	
4.	డి.పిఎస్-4 Nos. 4' డ్రాపు-1 No: 3' డ్రాపు-1 No: పైపు కల్వర్టు 1 No. మరియు రెగ్యులేటరు 1 No. నిర్మాణముతో కలుపుకొని కి.మీ. 0/0 నుంచి కి.మీ. 0 805 వరకు లింగంపాడు మైనరు I యొక్క లింగాలపాడు సబ్ మైనరు యొక్క ఎర్త్‌వర్కు ఎక్స్‌కావేషన్	33,000/-	495/-	12.65	॥	L. S.	
5.	హెడ్ స్లూయిసెస్-1 No: డి.పిఎస్-4Nos: 4' డ్రాపులు-2 Nos: 3' డ్రాపు 1 No. పైపు కల్వర్టు-1 No: మరియు రెగ్యులేటరు నిర్మాణముతోసహా లింగాలపాడు మైనరు I యొక్క కి.మీ. 0/0 నుంచి కి.మీ. 0 805 ఎర్త్‌వర్కు ఎక్స్‌కావేషన్.	35,000/-	525/-	12.65	4నెలలు	L. S.	
6.	డ్రాపులు — 9 Nos; ఒక పైపు కల్వర్టు మరియు స్లూయిసెస్ 5 Nos. నిర్మాణములో కలుపుకొని — నవాబ్‌పేట మేజరు 1 కి.మీ. 0-00 నుంచి 1.609 వరకు ఎక్స్‌కావేషన్.	45,000/-	675/-	12.65	6నెలలు	L. S.	
7.	డ్రాపులు 11 Nos: ఒక పైపు కల్వర్టు మరియు స్లూయిసెస్ 5 Nos. నిర్మాణములో కలుపుకొని నవాబ్‌పేట మేజరు నెం. I కి.మీ. 1.609 నుంచి 3.219 వరకు ఎక్స్‌కావేషన్.	40,000/-	600/-	12.65	6నెలలు	L. S.	
8.	—డిటో— కి. మీ. 3.219 నుంచి 5.273 వరకు — డ్రాపులు — 9 Nos: ఒక పైపు కల్వర్టు మరియు 5 స్లూయిసెస్ నిర్మాణములోనూ	35,000/-	525/-	12.65	॥	..	
9.	శనగపాడు మేజరు II పై కి. మీ. 11.265 నుంచి కి. మీ. 13.965 వరకు స్లూయిసెస్ 11 Nos నిర్మించుట.	12,000/-	180/-	5.25	3నెలలు	K 2	
10.	కంచెల మేజరు యొక్క కి. మీ. 19.00 నుంచి కి. మీ. 22.265 టి. ఇ. వరకు ఎర్త్‌వర్కు ఎక్స్‌కావేషన్.	17,500/-	255/-	12.65	3నెలలు	K 2	
11.	కంచెల మేజరుపై కి. మీ. 6.039 నుంచి కి. మీ. 12.196 వరకు డి.ఎస్. 12 Nos మరియు హెడ్ స్లూయిస్ 2 Nos నిర్మించుట	31,000/-	465/-	12.65	4నెలలు	L. S.	
12.	కంచెల మేజరుపై కి. మీ. 13.947 నుంచి 15-3-940 వరకు డి. పి. ఎస్ — 7 Nos మరియు హెడ్ స్లూయిస్ 2 Nos నిర్మించుట.	18,000/-	270/-	12.65	4నెలలు	K 2	

టెండరు షెడ్యూళ్ళు కొరకు దరఖాస్తులు 10-9-75 తేదీవరకు తీసుకొనబడును. ఆ తేదీ తర్వాత చేయు దరఖాస్తులు సాధారణముగా పరిశీలింపబడవు.

టెండరు షెడ్యూళ్ళు 11-9-75 నుంచి 12-9-75 వరకు సప్లయి చేయబడును. పైన పేర్కొన్న టెండరు షెడ్యూళ్ళ ఖరీదు (వాపసు యివ్వబడనిది) రు 10/- లు అకౌంట్స్ ఆఫీసరు, ఎన్.ఎస్.సి. జగద్యుపేట బ్రాంచి పేట్ బ్యాంకు అప్ హైదరాబాద్‌లో చెల్లింపు అయ్యేలా బ్యాంక్ డ్రాఫ్టుద్వారా చెల్లించి, బ్యాంక్ డ్రాఫ్టు దరఖాస్తుకు జతపరచవలసుంటాయి. ప్రత్యేకముగా కోరనిదే టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. పోస్టుద్వారా పొందగోరువారు పెట్టుబడికి రు. 5/- లు అదనంగా చెల్లించాలి. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడినప్పుడు నష్టపడినను లేక ఆలస్యంగా చేరినను దిగువ పేర్కొనబడిన దాఖలా పరిశీలించబడదు.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఎస్. కెనాల్స్ డివిజన్ I నందిగామవారు రిజర్వు చేసుకొనివున్నారు.

(సి. అచ్యుతరామయ్య),
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.,
ఎన్. ఎస్. కెనాల్స్ డివిజన్ I. నందిగామ, కృష్ణాజిల్లా (ఆం. ప్ర.).

2978 M/27-8-75

NSC

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ వారు

20,000 మంది సీడ్ డీలర్లను నియమించదలచారు

దేశంలో ప్రతి గ్రామమునుండి ఎడ్ల బండి దూరములోపు రైతులకు అత్యధిక శ్రేష్టమైన సర్టిఫైడ్ విత్తనములు లభింపచేసేందుకు 20,000 మంది సీడ్ డీలర్లను నియమించదలచారు ఈ సర్టిఫైడ్ విత్తనములు సొమ్ము—వాపసు గ్యారంటీకలవి. ఇవి నిలువేసిన సంచులలో అమ్మబడుచున్నవి.

నష్టపరిహారాలు కొరకు మరియు కార్పొరేషనుయొక్క సూచనలకు లోబడి వుండేందుకుగాను సీడ్ డీలరు రు. 1,000/- ల సెక్యూరిటీ యివ్వాలి. రాష్ట్ర/జాతీయ స్థాయిలో పెద్ద కో ఆపరేటివ్ సంస్థలు లేదా పెద్ద లైబర్సు/యితర వ్యవసాయానికి సంబంధించి క్రిమిసంహారక ఔషధాలు వగైరా తయారుచేయు లేదా డిస్ట్రిబ్యూటింగ్‌చేయు కంపెనీలు వారి ఖాతాదారుల తరపున సంప్రతించవచ్చును.

★ మంచి కమిషన్ మరియు ఆకర్షనీయమైన షరతులు
★ సంతృప్తికరంగావున్నచో సంవత్సరంనుంచి మరో సంవత్సరానికి ఏజెన్సీ రెన్యువల్.
★ ఫెర్టిలైజర్సు మరియు యితర యింపుట్స్ కొరకు ఏజెన్సీ పొందేందుకు సహకారము యివ్వబడును.
★ ఇతర క్రిమిసంహారక ఔషధాలలో ప్రస్తుతం వున్న ఏజెంట్లు/డీలర్లుకు ప్రాధాన్యత యివ్వబడును.
★ అప్రూవుడ్‌కాబడిన ప్రదేశములలో ఎన్ని అమ్మకపు స్థానములైనా ప్రారంభించుకొనుటకు ఒకే వ్యక్తికి/ఏజెన్సీకి అనుమతి యివ్వబడును.

వివరముగల నిబంధనలు & షరతులు కార్పొరేషన్ యొక్క రీజినల్ సబ్ రీజినల్ ఆఫీసులు లేదా హెడ్ ఆఫీసు నుండి ఉచితముగా పొందవచ్చును.

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో వున్న సంస్థ)
హెడ్ ఆఫీసు : 4 ఇ, యూండేవాలన్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ—110055.

రీజినల్ ఆఫీసు : ప్రసాదంపాడు, రామవరప్పాడు (పి. ఓ.) విజయవాడ.
సబ్ యూనిట్ ఆఫీసులు : 1. (సీడ్స్ డిపో) 1-7-143. గోల్కొండ క్రాస్ రోడ్, హైదరాబాద్.
2. నలుదిక్కులనగర్, హనుమకొండ, వరంగల్. తురకాంగేటు, బాలాసాహెబ్, నిజామాబాద్.

UPSC

Advt. No. 35

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :

1. One Adviser in Nutrition, DGHS, Health & F.P. Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1500-60-1800 (Revised). Age: Not exceeding 50 yrs. EQ: (i) Doct in Biochemistry or Nutrition. (ii) Considerable res exp in the field of Biochemistry/Nutrition as evidenced by published papers. (iii) 10 yrs res/teaching/developmental exp incl some admin exp.

2. One Dy Dir (Regulations & Inform), Dte Genl of Civil Aviation, Tourism & Civil Aviation Min. (*Post pmt*).
Pay: Rs. 1500-60-1800 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Deg in Law. (ii) Sound knowledge of (a) Aviation Law, (b) International Conventions relating to Civil Aviation & International Transport Agreements, & (c) The work of the International Civil Aviation Orgn in technical, economic & legal fields & exp in one of these fields.

3. One Professor in Mech Engg (Design), Delhi College of Engg, Delhi Admn. (*Post pmt appti on temp basis*).
Pay: Rs. 1100-50-1300-60-1600 (Unrevised). Age: Not exceeding 45 yrs: EQ: (i) II Cl deg in Mech Engg. (ii) Post-grad deg in Mech Engg with specialisation in Design. (iii) 10 yrs exp for Master's deg holders (8 yrs exp for Doct deg holders) in res/professional work/teaching (incl 3 yrs exp in teaching of deg/post-grad classes).

4. One Sr Plant Pathologist, Dte of Plant Protection, Quarantine & Storage, Agri & Irrig Min. (*Post temp likely to continue on long term basis*) (*Resvd for SC*).
Pay: Rs. 1100-50-1600. Age: Not exceeding 45 yrs. EQ: M.Sc. in Botany, Agril Botany or Plant Pathology. 7 yrs pract exp of plant protection work incl adequate exp of res in the field as evidenced by published papers.

5. One Dy Dir, Dte of Adult Education, Education & S.W. Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: II Cl Master's deg. 7 yrs exp in the field of Adult Education or related field, conducting social surveys, teaching & res in Adult Education at Univ level.

6. Two Jr Naval Architects, DG, Shipping, Mercantile Marine Deptt, Shipping & Transport Min. (*Posts temp likely to be retained on long term basis*) (*1 post resvd for ST, to be unresvd if no ST/SC available*).
Pay: Rs. 1100-50-1600. Age: Not exceeding 35 yrs. Not relaxable for Govt servants. EQ: Deg in Naval Architecture. Pract exp of 2 yrs in repairs, construction & design of ships in a ship-building or a ship-repairing yard. Any pract tg carried out in ship-building or ship repairing yards during the period of Deg course may be included in this period. (*Closing date for receipt of applications is 29-12-75*).

7. One SSO-I, R & D Estt (Engrs), Dighi (Poona), Def Min (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1100-50-1600. Age: Pref below 40 yrs. EQ: II Cl deg in Mech Engg. 4 yrs exp in design dev & testing of IC Engines, silencing portable pumping sets & antivibration mountings.

8. One SSO-I, Def Res & Dev Lab, Hyderabad, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1100-50-1600 Age: Pref below 40 yrs. EQ: II Cl deg in Aeronautical Engg. 4 yrs exp in structural analysis & design of flight vehicles of which 2 yrs in the field of aeroelasticity.

9. One SSO-I, Naval Physical & Oceanographic Lab, Cochin, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1100-50-1600. Age: Pref below 40 yrs. EQ: II Cl deg in Electronic Engg/Telecom/Instrumentation Engg. 4 yrs exp in design dev of hardware in digital signal processing applns/FFT processing systems/computer simulation studies.

10. Two SSOs-II, Def Res & Dev Lab, Hyderabad, Def Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: (i) *For both posts:* II Cl Bachelor's deg in Aeronautical Engg. (ii) *For 1 post:* Minimum of 2 yrs exp in estimation of aerodynamic characteristics of Missiles & Wind Tunnel Testing & related data analysis of Missile Configuration. *For 2nd post:* Minimum of 2 yrs exp in aerodynamic design of Missiles & Missile Air-frame, assembly fabrication & inspection procedures.

11. One SSO-II, Resident Technical Office (Aircraft), Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: II Cl deg in Mech/Aeronautical Engg. 2 yrs design & dev exp in aircraft propulsion system.

12. Three JSOs, Naval Physical & Oceanographic Lab, Cochin, Def Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: II Cl deg in Electronics Engg.

13. Two JSOs, Aeronautical Dev Estt, Bangalore, Def Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: II Cl deg in Telecom/Electronics Engg.

14. One Dir, Trg Centre for the Adult-Deaf, Hyderabad, Deptt of Social Welfare (*Post pmt*).
Pay: Rs. 900-40-1100-EB-50-1400. Age: Not exceeding 45 yrs. EQ: Deg or Dip in Mech Engg. 3 yrs pract indstrl exp.

15. One Lecturer (Applied Electronics Microwave Technology), Pusa Polytechnic, New Delhi, Delhi Admn. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: Not exceeding 35 years. EQ: Deg in Electronics/Telecom Engg. 2 yrs teaching exp in the concerned subject.

16. One Lady Lecturer in Medical Lab Technology, Women's Polytechnic, Delhi Admn. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: (i) A recog medical qual. *Or* 2nd Class M.Sc in Medical Lab Tech. *Or* 2nd Cl M.Sc in Biochemistry. (ii) 1 yr professional/teaching exp.

17. Three Asstt Dirs (Elect), National Test House, Calcutta, Supply & Rehab Min. (*2 posts pmt & 1 temp*) (*Apptt against pmt posts will be on temp basis*) (*Temp post resvd for ST*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 40 yrs. EQ: (i) Master's deg in Physics (Pure or Applied) or Deg in Elect Engg or Deg in Elect Communication Engg or Deg in Telecom Engg. (ii) 3 yrs pract exp in the testing of stores in recog Lab or instn in one or more of the following branches: (a) Testing of elect stores, measuring instruments or equipment & photometry of lamps & illumination technology; or (b) Exp in high voltage testing lab dealing with high voltage testing of elect materials or accessories; or (c) Testing of elect communication engg materials & equipment or components or res work in this field; or (d) Testing of secondary batteries & similar power supply components or equipment; or (e) Testing & evaluation of room air-conditioners, desert coolers, water coolers, refrigerators with auxiliary components.

18. One Workshop Supdt (Automobiles), Boys' Polytechnic, Delhi Admn. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: Deg/Dip in Automobile/Mech Engg. Professional exp in an Automobile Workshop of repute for 2 yrs in case of deg holders & 5 yrs in case of dip holders.

19. One Asstt Editor, Law Min. (*Post pmt*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: Not exceeding 35 yrs. EQ: (i) Deg with Commerce or Economics as a subject. (ii) 2 yrs exp of editorial/journalistic work in Govt or in news agency/newspaper or public orgn of standing. (iii) Exp of writing articles on subjects pertaining to industry, trade & finance, pref with ref to the corporate sector.

20. Two Farm Radio Offcrs, A.I.R., I & B Min. (*Post at Cuddapah temp, likely to continue indef & resvd for SC*). (*Post at Kurseong pmt & resvd for ST*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 40 yrs. EQ: (i) Deg in Agril. (ii) 5 yrs exp of Agril extension or informn work in the Deptt of Agri of Central Govt or of a State Govt or of Union Territories. (iii) Exp of preparation & processing of Agril informn for popular presentation, pref through Radio Broadcasts.

21. One Asstt Soil Chemist, Agri & Irrig Min. (*Post temp likely to continue on long term basis*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: Not exceeding 30 yrs. EQ: Master's deg in Chemistry or Soil Sc or in Agril Chemistry or Agri with Soil Sc & Agril Chemistry. 2 yrs res exp in Soil Chemistry (Evidence to be furnished).

22. One Physician, CGHS, Allahabad, Health & F.P. Min. (*Post temp likely to continue indef*) (*Resvd for SC*).
Pay: Rs. 600-40-1000-EB-50-1300 plus NPA @ 50% of pay subject to maximum of Rs. 600 p.m. Age: Not exceeding 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad qual in Medicine e.g. M.D., M.R.C.P., Ph.D. (Medical), M.Sc (Medical), M.Sc (Medicine) (Nagpur) or L Med. (Dublin) or eqv. (iii) 3 yrs work in respon position in Medicine for post-grad deg holders & 5 yrs work in respon position in Medicine for post-grad dip holders.

23. Four Sr Technical Asstts (Aeronautics), Office of DG, Civil Aviation (*1 post pmt & 3 temp*) (*Temp posts likely to continue on long term basis*) (*Pmt post resvd for SC, to be unresvd if no SC/ST available & 1 temp post resvd for ST, to be unresvd if no ST/SC available*).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: Deg in Aeronautical Engg.

24. Two Asstts (Legal), Law Min. (*Posts temp likely to continue indef*). (*Posts resvd for ST, failing for SC & failing both unresvd*).
Pay: Rs. 425-15-500-EB-15-560-20-700-EB-25-800 (Revised). Age: Not exceeding 30 yrs. EQ: (i) Deg in Law. (ii) Shd have 3 yrs exp of legal work in the Legal Deptt of a State. *Or* Shd be a Central Govt servant who has had 4 yrs exp in Legal Affairs. *Or* Shd be a qualified legal practitioner.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE : 29.9.75 (15.10.75 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).

★ The above gives abridged information of posts, etc. For details and application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23×10 cm) giving name of post, Item & Advt No. No notice will be taken of Postal Orders enclosed with requests for application forms.
★ Age on 29.9.75 (age concession for displaced persons, SC, ST & Govt servants un

విపణివీథి

ధాన్యం

విజయవాడ, ఆగస్టు 29—

మసూరి	117-38
అక్కుళ్ళు	108-00
బియ్యం మసూరి	220-00
అక్కుళ్ళు	190-00

బందరు, ఆగస్టు 29—

నెంబర్లు ధాన్యం	125-00
అక్కుళ్ళు ధాన్యం	110-00

నూనెలు

వేరుసెనగ నూనె	745-00
అనకాపల్లిలో ఒకబదరకం	261-00
మూడవరకం	237-00

అపరాలు

మినుములు క్వింటాల్	245-00
సెనగలు	203-00
పెసలు	160-00
కందులు	165-00
ధనియాలు	337-50

క్రీడాభిరామం

ఫిలిప్పీన్స్‌పై ఇండియా గెలుపు

సింగపూర్‌లో ఏషియన్‌చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో

సింగపూర్, ఆగస్టు 29— ఇక్కడ జరుగుతున్న ఫస్ట్ ఏషియన్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్స్‌లో నిన్న రాత్రి పదవ రౌండ్‌లో ఇండియాకు చెందిన 25 ఏళ్ళ వయస్సుగల శ్రీ ఎస్. వి. నటరాజన్ ఫిలిప్పీన్స్‌కు చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు రొడాల్ఫో కార్డోసోపై విజయంసాధించారు.

భారత హాకీ జట్టు కోచ్‌గా శ్రీ వి. జె. పీటర్స్

చండీగఢ్, ఆగస్టు 29— అక్టోబరు రెండవ తేదీ నుంచి 28 వరకు న్యూజిలాండ్‌లో పర్యటించనున్న భారత హాకీ జట్టుకు కోచ్‌గా శ్రీ వి. జె. పీటర్స్, మేనేజరుగా శ్రీ ఆర్. ఎన్ లోలా వ్యవహరిస్తారని భారత హాకీ సమాఖ్య అధ్యక్షుడు తెలియజేశారు.

విఠల్ ట్రాఫీఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, ఆగస్టు 29— ఇక్కడ జరుగుతున్న విఠల్ ట్రాఫీఫుట్‌బాల్ పోటీలలో నిన్న ఆంధ్రప్రదేశ్, ఎయిర్‌ఫోర్స్ జట్లమధ్య ఆట 'డ్రా' అయింది.

ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్

కోట, ఆగస్టు 29— ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ కార్యవర్గం సమావేశం సెప్టెంబరు రెండవ తేదీన న్యూఢిల్లీలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ జి. సి. పాలివాల్ నిన్న తెలియజేశారు.

మన్నికలో ప్రజలకు ఇష్టమైన ఫ్రండ్స్, బియస్‌సి, సియస్‌సి ట్రూట్ బ్రాండ్ చెప్పులకు ఫ్రండ్స్ షూకంపెనీకి దయచేయండి.

త్వరలో ముఖ్య కేంద్రాలలో విడుదల!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
పల్లెటూరి బావ
నిర్మాత: ఎ.వి.సుబ్బారావు
దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ



సంగీతం: తాతినేని చలపతిరావు
మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ
నృత్యం: గోపీ

7 వ వారం

కొందరు తెలిసితప్పచేస్తారు. కొందరు తెలియకచేస్తారు. కొందరు తెలిసినా పర్వాలేదులే అనుకుని చేస్తారు. తెలిసి చేసేవాళ్లు మొండివాళ్లు. తెలియక చేసేవాళ్ళు క్షమించబడేవాళ్ళు. తెలిసినా పర్వాలేదులే అనుకుని చేసేవాళ్ళు క్షమించరానివాళ్ళు. నువ్వు ఆ కోవకు చెందినదానివి.

తెలుగుదేశంలో విప్లవాత్మక పరిణామాన్ని చూపించే చిత్రం!

ముప్పలనేని శేషగిరిరావు సమర్పణలో
రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్
బలిపీఠం
నిర్మాత: వై. సునీల్ చౌదరి
స్క్రీన్‌ప్లే-మాటలు-దర్శకత్వం: దాసరి నారాయణరావు
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం: పి.బి.శ్రీనివాస్, అనితప్రొడక్షన్స్ ఎంటర్‌ప్రైజెస్
సీనెమా మైసూర్ యూనిట్ ఛాయాగ్రహణం
ఈ శ్రీకృష్ణ పిక్చర్స్ విడుదల
VEEKAY

ప్రొసీడింగ్స్ ఆఫ్ ది కమీషనర్, ఎండోమెంట్సు డిపార్టుమెంటు

అంధ్రప్రదేశ్—హైదరాబాద్

ప్రజెంటు, శ్రీ కె.పురుషోత్తమనాయుడు M.A., LL.B. I.A.S

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, పటమట శ్రీ సీతారామస్వామి ఆలయం విషయంలో

పదువుము: 1. మేనేజింగ్ ట్రస్టీ నుంచి 1-5-72 పిటిషన్
2. అసిస్టెంటు కమీషనరు, ఎండోమెంట్సు డిపార్టుమెంటు, మచిలీపట్టణంవారి నుండి నెం. B/10537/72 తేదీ 30-9-72 గల ఉత్తరం
3. ఈ ఆఫీసు నోటీసు iRc No. C5/59064/72 తేదీ 11-2-75

D Dis Order No. C5/59064/72 dated 18-7-75

ఈ వ్యవహారము 18-7-75 తేదీన ఆఖరు విచారణ జరిగి, కమిషనరు సమక్షమున ఉంచిన విషయముల పరిశీలనాంతరం ఈ క్రింది ఉత్తర్వు యివ్వబడినది

పైన తెల్పిన దేవాలయము యొక్క మేనేజింగ్ ట్రస్టీ దిగువ తెలియపర్చబడిన భూములు బహిరంగ వేలములో అమ్ముటకుగాను పర్మిషన్ కొరకు దాఖలు చేసి వున్నారు.

భూములు వున్న గ్రామము పేరు	వ. నెం.	మొత్తము
ఎటమట గ్రామము విజయవాడ టౌన్	1/28	ఎసి. 2.27 నెం.

పై అమ్మకము సంస్థకు లాభదాయకమని మేనేజింగ్ ట్రస్టీ రిపోర్టు పంపి వున్నారు. శ్రీ సీతారామస్వామి ఆలయం మేనేజింగ్ ట్రస్టీగా పైట్లిన ప్రతిపాదనలు సంస్థకు అవసరమైనదనియు, లాభదాయకమైనదనియు అసిస్టెంట్ కమిషనర్, ఎండోమెంట్స్, మచిలీపట్నంవారు రికమెండ్ చేసివున్నారు.

17/66 చట్టంయొక్క 74 సెక్షన్‌క్రింద—అభ్యంతరములు మరియు సలహాలు కోరుతూ పైన పేర్కొన్న ప్రపోజల్ ప్రకటించబడినది. అభ్యంతరములు ఏమియూ రాలేదు.

బహిరంగ వేలములో పైన పేర్కొన్న భూమి అమ్ముటకు ఇంటమీదుగా పర్మిషన్ యివ్వబడింది. టౌన్ ప్లానింగ్ అధికారుల అప్రూవల్ పొందేందుకుగాను భూమిని ప్లాటులుగా విభజించవలసిందిగా మేనేజింగ్ ట్రస్టీని కోరటమైనది. విజయవాడలోవున్న మార్కెటురేటు ప్రకారం చదరపు గజం ఒకటికి రేటు కట్టి ప్రతిపాదనలు అమ్మవలసినదిగా కోరటమైనది. ఆలయం గరిష్ఠలాభం పొందగలదు. అమ్మకము జరిపేముందు—భూమికి సమీపములో అమ్మకమువున్న యిండ్ల స్థలాలు చ. గ ఒకటికి రేటు ఎంతవున్నదో తెలియపర్చాలి.

నిబంధనల ప్రచారము. దాగా ప్రచారము చేసిన పిమ్మటనే ఆస్తులు అమ్మవలసినది శ్రీ సీతారామస్వామి ఆలయం యొక్క మేనేజింగ్ ట్రస్టీ కోరటమైనది. అమ్మకపు షరతులు అప్రూవల్‌కోసం కమిషనర్‌కు దాఖలుచేయాలి. మరియు అమ్మకము తర్వాత వారి రిపోర్టు స్థిరీకరణకొరకు పంపాలి.

అమ్మకంద్వారా వచ్చిన సొమ్ము లాంగ్‌టర్మ్ డిపాజిట్‌లో స్పెసిఫిక్ ఎండోమెంట్‌లా ఆలయం మెయింటెనెన్సు నిమిత్తం ఉపయోగించ చేయవలసిందిగా పైన పేర్కొన్న ఆలయంయొక్క మేనేజింగ్ ట్రస్టీని కోరటమైనది.

(కమిషనర్ వారి ఉత్తర్వుతో)

సం॥ ఎ. వి. సూర్యారావు
పి. ఏ. (జి) టు కమిషనర్

నేడు విడుదల!
మ్యాట్నీతో ప్రారంభం!

విజయవాడ	రామాటాకీస్
గుంటూరు	కృష్ణమహల్
వైజాగ్	అలంకార్‌థియేటర్
రాజమండ్రి	కుమారీపిక్చర్‌ప్యాలెస్
కాకినాడ	విజయటాకీస్
మచిలీపట్నం	రామకృష్ణటాకీస్
గుడివాడ	గంగామహల్
భీమవరం	నటరాజ్‌థియేటర్
ఏలూరు	శ్రీగోపాలకృష్ణటాకీస్
ఒంగోలు	శ్రీజయరాంటాకీస్
* * * *	
కర్నూలు	అలంకార్
కడప	శ్రీనివాసపిక్చర్ ప్యాలెస్
బళ్ళారి	రాధిక (A.C)
నంద్యాల	ప్రతాప్‌పిక్చర్ ప్యాలెస్
పొద్దుటూరు	వెంకటేశ్వరపిక్చర్ ప్యాలెస్
* * * *	

Lakshmi

మధురమైన పాటలతో అందర్నీ ఆనందపరిచే పూర్తి వినోదాత్మక రంగుల చిత్రం!

అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రకల్పనవారి
అందాల రాముడు
ఈస్ట్‌మన్ కలర్
రచన: ముళ్ళపూడి వెంకటరమణ
కెమెరా: V.S.R. స్వామి
సంగీతం: K.V. మహాదేవన్
నిర్మాత: టి.కె.మూర్తి
దర్శకత్వం: కె.వి.రెడ్డి
లక్ష్మి పిలింస్
LAKSHMI

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.